వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 24 డిసెంబర్ 2023


## రామాలయ గర్భగుడికి గేటు వితరణ

రాయచోటి రూరల్, డిసెంబరు 23, ప్రభాతవార్త



రాయచోటి పట్టణంలోని రెడ్డీస్ కాలనీలో గల శ్రీకోదండ రామాలయం గర్భగుడికి రూ.35వేలు విలువ గల గేటును దాతలు బంగ్రెడ్డి ఓబుల్‌రెడ్డి, బంగ్రెడ్డి చంద్రకళ కుటుంబ సభ్యులు వితరణ చేశారు. వైకుంఠ ఏకాదశిని పురస్క రించుకొని శనివారం దాతలు గర్భగుడికి అవసరమైన గేటును ఆలయ కమిటీ సభ్యులు కావలి వెంకట సుబ్బా రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి ద్వారా ఆలయానికి అందించారు. ఆలయానికి గేటు వితరణ చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని దాతలు బంగ్రెడ్డి ఓబుల్‌రెడ్డి, బంగ్రెడ్డి చంద్రకళ దంపతులు తెలిపారు. అనంతరం ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలను కమిటీ సభ్యులు శాలువవా, పూలమాలలతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి

బద్వేలు, డిసెంబరు 23 ప్రభాతవార్త



అన్నమయ్య అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ సింగసాని గురుమోహన్ ఇంట జరిగిన వివా హ వేడుకలకు రాని నేపథ్యంలో బద్వేలుకు వచ్చిన ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి వధూ వరులను ఆశీర్వదించారు. సింగ సాని గురు మోహన్ కుమార్తె స్వాతి మోహన్, అల్లుడు మణికంఠను ఆశీర్వదించారు. ముఖ్య మంత్రిని సింగ సాని గురుమోహన్, ఆయన సతీ మణి మాధవి శాలువా, పూలమాలలతో సన్మానించారు. అనంతరం గురుమోహన్ మాట్లాడుతూ ఈమధ్యకాలంలో తన కుమార్తె వివాహానికి ముఖ్యమంత్రి రావలసి ఉన్నప్పటికీ అని వార్య కారణాల వలన రాకపోవడంతో బద్వేలుకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారన్నారు.

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం





కడప డిసెంబర్ 23, ప్రభాతవార్త

కడప,డిసెంబర్,23 : జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా గోపవరం, కడప, ఇడుపులపాయ, సింహాద్రిపురం, పులివెందుల పర్యటన సందర్భంగా మొదటి రోజు శనివారం ఉదయం 11.33 గంటలకు కడప విమానాశ్రయంకు చేరుకున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఘన స్వాగతం లభించింది. కడప విమానాశ్రయంలో జిల్లా ఇంచార్జీ మంత్రి ఆదిమూలపు సురేష్, డిప్యూటీ సిఎం అంజాద్ భాష, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీలు పి. రామసుబ్బారెడ్డి, సి.రామచంద్రయ్య, ఎం. రామచంద్రా రెడ్డి, జడ్పి చైర్మన్ ఆకెపాటి అమర్నాథ్ రెడ్డి, నగర మేయర్ కె. సురేష్ బాబు, ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్ రెడ్డి, రఘురామిరెడ్డి, రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, నెల్లూరు జిల్లా ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు, రాయలసీమ డి.ఐ.జి.సెంథిల్ కుమార్, కడప నగర పాలక సంస్థ కమీషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, ఎఎస్పీ తుషార్ డూడి, ట్రైనీ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కడప ఆర్డీఓ మధుసూదన్, వ్యవ సాయ సలహా మండలి చైర్మన్ సంబటూరు పి. శివప్రసాద్ రెడ్డి, ఎయిర్ పోర్ట్ అధికారులు శ్రీనివాస్, సురేష్, నేతలు భరత్ రెడ్డి, ఇతర నాయకులు అధికారులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆప్యాయంగా అందరిని పేరుపేరున పలకరించి గోపవరంకు మధ్యాహ్నం 12.00 గంటలకు హెలికాప్టర్ లో బయలుదేరి వెళ్లారు. ముఖ్యమంత్రితో పాటు కలెక్టరు వి. విజయ్ రామరాజు, కడప ఎంపీ వై.ఎస్. అవినాష్ రెడ్డి బయలుదేరి వెళ్లారు. జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు శనివారం గోపవరంలో కార్యక్రమం ముగించుకుని మధ్యాహ్నం 2.40 గంటలకు కడప రిమ్స్ హాస్పిటల్ హెలి పాడ్ కు చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. కడప రిమ్స్ హాస్పిటల్ హెలిపాడ్ నందు జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు ఆది మూలపు సురేష్, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జు రెడ్డి, జడ్పి చైర్మన్ ఆప్కో చైర్మన్ ఝాన్సీ రాణి, హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజమ్, ఆకెపాటి అమ ర్నాథ్ రెడ్డి, నగర మేయర్ కె. సురేష్ బాబు, ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్ రెడ్డి, మేడా మల్లికార్జున రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, పరిశ్రమల అభివృద్ధి కమిటీ సలహా దారులు రాజోలి వీరా రెడ్డి ఇతర నాయకులు మసీమ బాబు, అఫ్జల్ ఖాన్, నరపురెడ్డి సుబ్బారెడ్డి, డాక్టర్ సోహైల్ అహమ్మద్, అధికారులు పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆప్యా యంగా అందరిని పేరుపేరున పలకరించి రిమ్స్‌లోని డాక్టర్ వైయస్ఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పి టల్, డాక్టర్ వైయస్ ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ హాస్పి టల్, డాక్టర్ వైయస్ఆర్ క్యాన్సర్ కేర్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు మధ్యాహ్నం 2.52 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు.

# జిల్లాకే తలమానికం సెంచురీ పరిశ్రమ

## ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి



బద్వేలు, డిసెంబరు 23 ప్రభాతవార్త

బద్వేలు నియోజవకర్గంలో ఏర్పాటు అయిన సెంచురి పరిశ్రమ ద్వారా ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలతో పాటు పట్టణ అభివృద్ధి వేగంగా జరుగుతుందని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం గోపవరం మండల పరిధిలోని ఇండస్ట్రియల్ పార్కులో నూతనంగా నిర్మించిన సెంచురి పానెల్ లిమిటెడ్ పరిశ్రమ ఉత్పత్తి యూనిట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం లాంజ్ రూములో ముఖ్యమంత్రి, సెంచురిప్లై కంపెనీకి సంబందించిన వీడియోను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత రైతాంగానికి ఈ పరిశ్రమ ఎంతో లాభసాటిగా మారిందన్నారు. ఒక పరిశ్రమ రావడం వలన ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాలతో పాటు నిరుద్యోగ సమస్య తొలగిపోతుందన్నారు. భవిష్యత్తులో బద్వేలు పట్టణానికి, జిల్లాకే సెంచురి పరిశ్రమ తలమానికంగా నిలుస్తుందన్నారు. నియోజకవర్గ కేంద్రానికి సమీపంలో గోపవరం మండలం లో ఏర్పాటైన ఇండ స్ట్రియల్ పార్కులో అన్ని మౌలిక సదుపాయాలతో సహా ఎకరా రూ.15 లక్షల రాయితీ ధరతో ఏపీఐఐసీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి వంద ఎకరాలవిస్తీర్ణంలో సెంచరీ పానెల్ లిమిటెడ్ పరిశ్రమ ఏర్పాటు అయ్యిందన్నారు. 956కోట్లతో రూపుదిద్దుకున్న ఈపరిశ్రమలోమీడియం డెన్సిటి ఫైబర్ బోర్డు ఇప్రైజర్ ల్యామినేట్స్ ఉత్పత్తిని ముఖ్యమంత్రి ప్రారంబించడం జరిగింది. చెక్క పలకలు, అలంకరణకు సంబంధించిన వుడ్ షిట్స్ తయారీలో దేశంలోనే ప్రసిద్ధి గాంచిన సెంచురీ పానెల్ లిమిటెడ్ సంస్థ అని 2266 మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఈ ప్రాంతంలో ఏర్పాటు అయిందన్నారు. స్వలాభాలకోసం కాకుండా నియోజకవర్గ పరిసర ప్రాంతాల రైతులకు లబ్ధి చేకూర్చేలా కంపెనీకి అవసరమైన ముడిసరుకును రైతులనుంచి నేరుగా కొనుగోలు చేస్తుందన్నారు.భవిష్యత్ అవసరాల కొరతను తీర్చేందుకు గాను ఈ కంపెనీ ద్వారా 8 సంవత్సరాలలో 80 ఎకరాల భూమిలో చెట్లను పెంచేందుకు స్థానిక రైతులను ప్రోత్సహిస్తున్నారన్నారు. అందులో భాగంగా ఇప్పటికే వెయ్యి మంది రైతులకు సంబంధించిన 5 వేల ఎకరాలలో రాయితీ ధరలతో చెట్లను నాటేందుకు అవకాశం కల్పించారన్నారు. పరిశ్రమకు నీటి అవసరాలకు గాను ప్రభు త్వం బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ నుంచి 07 టీఎంసీ నీటిని కూడా కేటాయించడమైందన్నారు. రిజర్వాయర్ నుంచి ప్లాంటు సైట్ కొరకు రూ.45 కోట్లతో వాటర్ పైపులైన్ ఏర్పాటు చేశామన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరా కోసం ఏపీఐఐసీ ద్వారా 19.11 కోట్లు వెచ్చించి 132 కేవి. విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష, ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి, అడా చైర్మన్ సింగసాని గురు మోహన్, ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి, సెంచురి ప్లైవుడ్ చైర్మన్ సజ్జన్ బజంకా, మేనే జింగ్ డైరెక్టర్ సంజయ్ అగర్వాల్, ఎగ్జిక్యూటి డైరెక్టర్ కేశన్ బజంకా, ప్రెసిడెంట్ హిమాన్సి, వైస్ ప్రెసిడెంట్ తుషార్ పట్నాయక్, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ అంకిత్, జిల్లా కలెక్టర్ విజయ రామారాజు, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, ఆగ్రోస్ డిస్ట్రిక్ మేనేజర్ విజయ్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి డాక్టర్ వెంకటసుబ్బయ్య, ఆర్డీవో ఆకుల వెంకటరమణ, ఏపీఐఐసీ ఈఈ శ్రీనివాసమూర్తిలు ఉన్నారు.





### చెక్‌పోస్టుల ఏర్పాటు చేయకపోవడంపై

# ఎన్నికల కమిషన్ అసంతృప్తి..!?

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)

రానున్న ఏడాదిలో పదవీకాలం పూర్తికానున్న ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఒడిశా, సిక్కిం, ఆరుణాచల్‌ప్రదేశ్‌లలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లపై ఎన్నికల కమిషన్ వడివడిగా అడుగులు ముందుకేస్తుంది. మన రాష్ట్రానికి సంబంధించి సుమారుగా 8 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో శనివారం ఎన్నికల కమిషన్ ప్రతినిధి బృందం సమావేశమై ఎన్నికల నిర్వహణ, అందుకు సంబంధించి ఏర్లాట్లపై జరిగిన సమీక్షలో ఏప్రిల్ సార్వత్రిక ఎన్నికలుంటాయంటూ సంకేతాలు వెలువడించినట్టు విశ్వసనీయ సమాచారం. యుద్ధప్రాతిపదికన ఎన్నికలకు సిద్ధం కావాలని కూడా కలెక్టర్లకు, ఎస్పీలకు ఈ ప్రతినిధి బృందం ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. సమీక్షా సమావేశంలో రాష్ట్ర సరిహద్దుల్లో ఇంకా చెక్ పోస్టులు ఏర్పాటు చేయకపోవడంపై బృందం అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలియ వచ్చింది. తనిఖీ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి కూడా బృందం ఆరా తీసినట్టు తెలిసింది. ఏప్రిల్ ఎన్నికలుంటాయని, ఫిబ్రవరిలో సార్వత్రిక ఎన్నికలకు సంబం ధించి నోటిఫికేషన్ వెలువడనున్నందున అధికారులు ఎన్నికల ఏర్పాట్లపై పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని కూడా సూచనలు ఈ సమావేశంలో చేయడం విశేషం. రాష్ట్రంలో శాంతి భద్రతలకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని కూడా బృందం కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్ష జరిపినట్టు సమాచారం. అలర్లపై అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేకంగా ఈ సమావేశంలో సూచనలు వెలువడినట్టు తెలుస్తోంది. అనేక నియోజకవర్గాల్లో దొంగ ఓట్లు భారీగా నమోదైనట్టు ప్రధాన పక్షాలైన తెలుగుదేశం, వైసిపిలు చేసిన ఫిర్యాదుల అంశం కూడా ఈ సమీక్షా సమావేశంలో ప్రత్యేకంగా చర్చకు తావిచ్చినట్టు తెలియవచ్చింది. రెండు రోజులుగా ఎన్ని కల కమిషన్ ప్రత్యేక బృందం ఎన్నికల ఏర్పాట్లు, ఎన్నికలకు సంబంధించిన మార్గ దర్శకాలపై దృష్టి పెట్టి మరీ అధికారులతో సమీక్ష జరుపుతో ంది. ఇప్పటికే ఈ నెల 31లోగా అధికారుల బదిలీలు, పోస్టింగులకు సంబంధించి వివరాలు అందించాలని కూడా ఆదేశాలు ఇసి ప్రత్యేక బృందం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఎన్నికలతో సంబంధం ఉన్నవారు సొంత జిల్లాలో ఉండరాదన్నది కమీషన్ మార్గ దర్శ కాల్లో ప్రత్యేకంగా ఉంది. దీర్ఘకాలంగా ఒకే చోట ఉన్న అధికారులు ఎన్నికల విధుల్లో ఉండకూడదన్నది ఇసి ఆలోచనగా కనిపిస్తోంది. మూడేళ్లుగా ఒకే జిల్లాలో ఉన్నవారు ఎన్నికల విధుల్లో ఉండకూడదన్నది ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల్లో కనిపిస్తోంది. ఇందుకు సంబంధించి 2024 జూన్ ఆఖరు వరకు మూడేళ్ల గడువు గా నిర్ణయించినట్టు అందిన ప్రాథమిక సమాచారం. ఎన్నికల కమిషన్ బృందం ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి పూర్తిస్థాయిలో మార్గదర్శకాలను త్వరలోనే ఆయా రాష్ట్రాల సిఇసిలకు, సిఎస్‌లకు అందించనుంది. ఈ మార్గదర్శకాలను తూచా తప్పక అధికారులు అమలు చేయాల్సి ఉంటుంది. అధికారుల సమీక్షా సమావేశాల ద్వారా నోటిఫికేషన్ వెలువడేలోపు ఎన్నికల ఏర్పాట్లపై ఒక అంచనా కు ఎన్నికల కమిషన్ వచ్చే అవకాశముంది. సమీక్షా సమావేశాల్లో అధికారులు అందించే సమాచారం మేరకు ఎన్నికల కమీషన్ తదుపరి ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వా లన్న దానిపై ఒక అంచనాకు వచ్చి తదనుగుణంగా ఉత్తర్వులు ఇచ్చే అవకా శాలు కనిపిస్తున్నాయి. ఎన్నికలకు గడువు దగ్గర పడుతున్నందున అన్ని రాజకీయ పక్షాలు కూడా ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి ఎన్నికల కమీషన్ అందించే మార్గ దర్శకాలపై పూర్తిస్థాయిలో స్టడీ చేసేందుకు సమాయత్తమవుతున్నాయి. కలెక్టర్లు, ఎస్పీలతో ఎన్నికల కమీషన్ బృందం జరిపిన సమీక్షా సమావేశంకు సంబంధించి కమీషన్ సూచనలు, ఆదేశాలు పూర్తిస్థాయిలో అధికారికంగా ఇంకా వెలువడాల్సి ఉంది. మొత్తానికి ఎన్నికల నోటిఫికేషన్ వెలువడేలోపే రాష్ట్రంలో ప్రధాన పక్షాలైన తెలుగుదేశం, వైసిపిలు అభ్యర్థుల ఎంపికలో మల్లగుల్లాలు పడుతూ ఎంపికపై పూర్తి స్థాయిలో కసరత్తు చేస్తున్నాయి. తెలుగుదేశం, జనసేన పొత్తు ఇప్పటికే కుదిరినప ్పటికి సీట్ల పంపకంపై ఇంకా ఈ రెండు పార్టీల నుండి అధికారిక

### రాయలసీమకు తలమానికం

# రిమ్స్ మెడికల్ హబ్

## - ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి





కడప కార్పొరేషన్, డిసెంబరు 23, ప్రభాతవార్త

జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటు వైద్యులను అందిస్తున్న రిమ్స్ మెడికల్ హబ్‌గా రాయలసీమకే తలమానికంగా మారిందనిముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రశంసించారు. శనివారం కడప రిమ్స్ ప్రాంగణంలో అత్యాధునిక మౌలిక వసతులతో నిర్మించిన డా.వైఎస్ఆర్ సూపర్ స్పెషా లిటీ ఆసుపత్రి, డా.వైఎస్ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్, డా.వైఎస్ ఆర్ క్యాన్సర్ కేర్ సెంటర్‌లతో పాటు రిమ్స్ సమీపంలోని డా.వైఎస్ఆర్ క్యాంపస్ లో నూతనంగా నింర్మించిన ఎల్‌వీ ప్రసాద్ ఐ ఆసుపత్రి భవనాలను ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వరుసగా వేరువేరుగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం సీఎం జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రిమ్స్ ఆసుపత్రి కేవలం జిల్లా ప్రజలకు మాత్రమే కాకుండా రాయలసీమ స్థాయిలో కూడా ప్రజలకు అత్యుత్తమ మెరుగైన వైద్య సేవలు అందిస్తోందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంతో మెరు గైన వైద్య సేవలతో వేలాది మంది ప్రజలకు నిత్యం ప్రాణరక్షణ కల్పిస్తూ సంజీవి నిగా సేవలందిస్తోందన్నారు. మరింత మెరుగైన సేవలను అందించే క్రమంలో కోట్లాది రూపాయలను వెచ్చించి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కేన్సర్ రీసెర్చ్ ఆసుపత్రి, మానసిక వైద్యశాల ఆసుపత్రులను నిర్మించనున్నట్లు తెలిపారు. రాయల సీమలోనే అత్యాధునిక వైద్య సేవలు అందించే మెడికల్ హబ్‌గా రిమ్స్ అనుబంధ ఆసుపత్రుల సేవలు విస్తృతం కానున్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రు లలో కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యం దిశగా రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసిందన్నారు. వైద్య విభాగాధిపతులు కేవలం వైద్యం వరకే పరిమితం కాకుండా ఆయా విభాగాల్లో పరికరాల నిర్వహణ, యాజ మాన్యంపై ప్రత్యేక దృష్టి సారించి వైద్యరంగం పటిష్టతకు కృషి చేయాలని కోరారు.

### జగన్ పాలనలో

# కడప నగరం అన్ని విధాలా అభివృద్ధి

కడప కార్పొరేషన్, డిసెంబరు 23, ప్రభాతవార్త



కడప నగరాన్ని స్మార్ట్ సిటీగా చూడాలన్న నగర ప్రజల ఆకాంక్ష నెరవేరిందని కడపకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తున్నామని రాష్ట్ర సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం కడప నగరంలో అత్యాధునిక హంగులతో రూ.56.70కోట్ల ప్రభుత్వ నిధులతో నిర్మించిన అంబేద్కర్ సర్కిల్ వైజంక్షన్ రోడ్డును 15వ ఆర్థిక సంఘం కుడా సహకారంతో రూ.1.50 కోట్లతో నిర్మించిన కోటిరెడ్డి సర్కిళ్లకు రాష్ట్ర సీఎం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కడప నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. రహదారులు, పారికంగ్ స్థలాలు, ఫుట్‌పాత్‌లు, డివైడర్లలో పచ్చదనాన్ని నగరానికి తలమానికంగా తీంర్చిదిద్దడం జరుగుతోందన్నారు. కడప నగరాభివృద్ధిలో భాగంగా పారిశుద్ధ్యం, స్వచ్ఛతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి కడపను ఆరోగ్యకరమైన సుందర నగరంగా తీర్చిదిద్దడంలో మాట నిలెట్టుకోవడం జరిగిందన్నారు. అన్నింటికీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చి పూర్తయిన పనులు ప్రారంభోత్సవాలు కూడా చేయడం సంతోషకరమన్నారు. ఇప్పటికే అన్ని నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మరికొన్ని పనులు పురోగతిలో ఉన్నా యని వాటిని త్వరగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అలాగే జిల్లా కలెక్టరేట్ నూతన భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ముఖ్యమంత్రితో పాటు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయరామరాజు, నగర మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, జేసీ గణేష్‌కుమార్, కడప నగర కమిషనర్ జీఎస్ఎస్ ప్రవీణ్‌చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఆర్వో గంగాధర్‌గౌడ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలన స్వర్ణయుగం

## - ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి రూరల్, డిసెంబరు 23, ప్రభాతవార్త



స్వర్ణయుగంలా జగన్ పాలన సాగుతోందని రాయచోటి ఎమ్మెల్యే గడికోట్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని దశరథరామిరెడ్డి కల్యాణ మండపంలో జరిగిన రాయచోటి రూరల్ మండల వైసీపీ కార్యకర్తలు, నాయ కుల ఆత్మీయ సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. స్టేట్ సివిల్ సప్లైస్ స్టేట్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చెప్పిన దానికన్నా ఎక్కువ సంక్షేమం, అభివృద్ధి పనులు చేసిందని సీఎం జగన్‌ను కొనియాడారు. రాయచోటిలో అభివృద్ధి జరిగిందంటే అప్పుడు వైఎస్ఆర్, ఇప్పుడు జగన్ హయాంలోనే అన్నారు. రాబోయే తరాలు చెప్పుకునేందుకు శాశ్వత భవనాలు, భూ కేటాయింపులు జరిగాయన్నారు. తన ఊపిరి ఉన్నంత వరకు ప్రజాసేవకే అంకితమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటేశ్వర రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బసిరెడ్డి సిద్దారెడ్డి, మండల బీసీ నాయకుడు పల్లపు రమేష్, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, డా.సత్యనారా యణరెడ్డి, ఎంపీటీసీలు ప్రభాకర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, బోరెడ్డి నారాయణరెడ్డి, విశ్వనాథ నాయుడు, రామ్మోహన్ నాయుడు, ఆంజనేయులు నాయుడు, సర్పంచులు తిరుపాల్ నాయుడు, దివాన్, నాగేశ్వర, వెంకటేష్, నాయకులు కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, రఘురామిరెడ్డి, శ్యామత్, కోఆప్షన్ ఖాదర్‌బాషా, మాజీ ఎంపీటీసీలు గంగిరెడ్డి, రమేష్‌రెడ్డి, నాయకులు రాజారెడ్డి, ఖాదర్ వలీ, ప్రతాప్‌రెడ్డి, శాలివాహన సంఘ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర పాల్గొన్నారు.

## వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

గోపవరం,డిసెంబర్ 23 ప్రభాతవార్త



మండలంలోని వల్లెరవారి పల్లెకు సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనర సింహ స్వామి ఆలయంలో శనివారం భక్తి శ్రద్దలతో ముక్కోటి ఏకాదశి వేడుక లను నిర్వహించారు. ప్రత్యేక పూజాభిషే కాలను కూడా నిర్వహించారు. స్వామి వారికి కళ్యాణ మహోత్స వాన్ని నిర్వహం చారు. పలు రకాలైన పూల మాలలతో చేసిన స్వామి అలంకరణను కన్నుల పండుగగా భక్తులు దర్శించుకొన్నారు. ఈ ఆలయంలో వెలసిన శ్రీ నరసింహ స్వామిని దరి శ్రించు కొంటున్న వారి సమస్యలు వెంటనే పరిస్కారం అవుతు న్నాయి.ఆలయ పూజారి పెంచలయ్య అందించే సేవల పట్లా భక్తులు ఆనందోత్సా హాలను వ్యక్తం చేస్తోన్నారు. స్వామి కార్యక్రమం వీడియో ద్వారా సుదూర ప్రాంతాలకు ప్రసారం అయింది. అనం తరం భక్తులకు తీర్ద ప్రసాదాలను పంపిణీ చేసారు. దాతల ఆర్దిక సహకారంతో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది. గ్రహ దోషాలకు గురైన వారి కోసం ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## రైతులకు నానో యూరియా బాటిల్స్ పంపిణి

ముద్దనూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి



ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు రైతుభరోసా కేంద్రంలో రైతులకు నానో యూరియా లిక్విడ్ రూపంలో ఉన్న బాటిల్స్ను మండ ల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి శనివారం పంపిణి చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్కో కంపెని వారు ప్రవేశపెట్టిన ద్రవ రూపంలో తయారు చేయ బడిన నానో యూరియా బాటిల్స్ను రైతులకు జాతీయ ఆహార భద్రత క్రింద అందచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ బాటిల్స్ను చల్లని పొడి ప్రదేశంలో భద్రపరుచుకోవాలని తెలిపారు. నానో యూరియాను రైతులు తక్కువ ఖర్చు తక్కువ శ్రమతో ఉపయోగించుకోవచ్చని, రైతులు పంటలు సాగుచేసిన అనం తరం పైపాటుగా నత్రజని ఎరువులు వేయాలని అనుకున్నప్పుడు నాటో యూరి యా బాటిల్స్ను తీసుకొని రెండు లేదా మూడు దఫాలు నత్రజని ఎరు వులు వాడే సమయంలో పై పాటుగా పిచికారి చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి రైతు అవసరం ఉంటే నానో యూరియా బాటిల్స్ను తీసుకొని తమ పొలములో పిచి కారి చేసుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో ఇలాంటి నూతన సాంకేతిక పద్దతులను అవలంభించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను సాధించాలని రైతులను కోరారు. 500ఎంఎల్ నానో బాటిల్ ధర కేవలం 200రూపాయలు చెల్లించి రైతులు పొందాలని కోరారు. నానో యూరియాను అవసరం ఉన్నప్పుడు పంట సామర్థ్యంను బట్టి ఎదుగుదలను చూసి లీటరు నీటిలో 3నుండి 4 ఎంఎల్ ద్రావణమును కలిపి పిచియారి చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమం లో గ్రామ ఉద్యాన సహాయకుడు రామసుందర్‌రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తమపై అసత్య ప్రచారాలు చేయడం తగదు

### టిడిపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి

ప్రొద్దుటూరు డిసెంబర్ 23, ప్రభాతవార్త



తమపై అసత్య ప్రచారాలను పలు వాట్సాప్ గ్రూప్‌లలో వైరల్ చేయడం దిగజారుడు రాజకీయా లను నిదర్శనమని అలాంటి ప్రచా రాలు చేయడం తగదని టిడిపి యువ నాయకులు నంద్యాల కొండా రెడ్డి పేర్కొన్నారు. శనివారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి ఝలక్ ఇచ్చారని అసత్య ప్రచారాలు చేయడం సమంజసం కాదని తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గెలుపు గుర్రాలకే టికెట్ కేటాయిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే అన్నారు. ప్రొద్దుటూరులో గెలుపు గుర్రం ఎవరో టిడిపి అధినేత చంద్రబాబుకు తెలుస న్నా రు. ప్రొద్దుటూరులో కొంతమంది తప్పుడు మార్గంలో రాజకీయం చేస్తున్నా రని ఇది మంచి పద్దతి కాదని తెలిపారు. ఇలాంటి ప్రచారాలు టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కు చెందిన వాట్సాప్ గ్రూపులలో వైరల్ కావడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు టిడిపి టికెట్ ఎమ్మెల్యే రాచమల్లు ఎందుకు ప్రక టిస్తు న్నారో ప్రజలకు అర్థమవుతుందని తెలిపారు. రాబోయే ఎన్నికలలో జగన్ అరా చక పాలన అంతమవుతుందని జోస్యం చెప్పారు. 2019లో వైసీపీకి 151సీట్లు వస్తే 2024లో టిడిపికి అంతకుమంచి ఎమ్మెల్యే అభ్యర్థులు విజయం సాధించ బోతున్నారని తెలిపారు. జగన్ అరాచక పాలనకు విసిగిపోయి ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా జగన్ను ఎప్పుడు తరిమికొడదామా అని ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఘంటసాల వెంకటేశ్వర్లు, చౌడవరం వెంకట కొండయ్య, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సర్వ మానవాళికి మార్గదర్శకుడు ఏసు ప్రభువు

### – తెదేపా, జనసేన నాయకులు

కడప వైద్యవిభాగం, డిసెంబరు 23, ప్రభాతవార్త



సర్వమానవాళికి మార్గ దర్శంగా ఏసుప్రభువు నిలుస్తు న్నారని తెదేపా నియోజకవర్గం ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్ బాబు, తెదేపా సీనియర్ నాయ కులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి, జనసేన జిల్లా ఇన్‌ఛార్జి సుంకర శ్రీని వాసులు అన్నారు. శుక్రవారం టీడీపీ, జనసేన నేతల ఆధ్వర్యంలో కడప నగరంలోని ఆరోగ్యమాత చర్చీలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఆమూరి బాలదాసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. అనంతరం వారు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాల దాసు, కడప నగర ఉపాధ్యక్షులు, 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండా సుబ్బయ్య, కడప నగర ఉపా ధ్యక్షులు ప్రముఖ న్యాయవాది లింగాల శివశంకర్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ జయరాంరెడ్డి, పాలకొండ గుడి మాజీ ఛైర్మన్ బోగిరెడ్డి ఓబుల్ రెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు, నగర అనుబంధ సంఘాల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, డివిజన్ ఇన్‌ఛార్జిలు, వార్డు అధ్యక్షులు, నగర నాయకులు, కార్య కర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ గీతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశిష్ట సేవా పురస్కారం

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 23ప్రభాతవార్త:

ఫౌండేషన్ ఫర్ చి ల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గీత ఏరువా గత 23 సంవత్స రాలుగా విద్యా, వైద్య, ఉపాధి కల్పనల ద్వారా కొన్ని వందల మంది జీవితాలలో వెలుగులు నింపి వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తు న్నారు. అంతేకాకుండా యుక్త వయస్సు అమ్మాయిలకు ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించడం, గ్రహణ మొర్రి బాధిత చిన్నారులకు ఆపరేషన్లు చేయిం చడం, కండ రక్షణ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి ఆర్థిక సహాయం అందజేయ డం, నిరా శ్రయులైన వృద్దులు, దివ్యాంగుల కోసం వృద్ధాశ్రమం స్థాపించి వారి ఆలనా, పాలనా చూడడం చేస్తున్నారు. ఇలా వీరి సేవలను గుర్తిం చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ గీతకి విశిష్ట సేవా పురస్కారాన్ని అంద జేశారు. ఈ పురస్కారం రావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఎఫ్.సి.ఎన్. సిబ్బంది, విద్యార్థులు, శ్రేయోభిలాషులు తమ హర్షతిరేకాలు తెలియజేశారు.

## ఐదు అంశాలపై ఎమ్మెల్యేతో సుదీర్ఘ చర్చకు సిద్దం

### టిడిపి ఇంచార్జ్ జివి ప్రవీణ్‌కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు డిసెంబర్ 23 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజికవర్గంలో అభివృద్ధి శూన్యం అని, అసాంఘీక కార్య క్రమాలు పెరిగిపోయాయని అవినీతి విచ్చలవిడిగా ఉందని అరా చక పాలన కొనసాగుతోందని, అభి వృద్ధికి అవసరమైన నిధులను రాబ ట్ట డంలో విఫలం చెంది అసమర్ధ నాయకుడిగా మిగిలిపోయారన్న ఐదు అంశాలపై ఎమ్మెల్యేతో సుదీర్ఘంగా చర్చిం చేందుకు ఎమ్మెల్యే రాచమల్లును ఆహ్వానిస్తున్నట్లు టిడిపి ఇంచార్జ్ జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఆయన విలేకరు లతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజివర్గం అభివృద్ధి చేయడానికి వచ్చిన సువర్ణ అవకాశాన్ని ఎమ్మెల్యే చేజార్చుకున్నారని విమర్శించారు. జిల్లా వాసి ముఖ్య మంత్రిగా ఉండి అధికార పార్టీ ఎమ్మెల్యేగా రాచమల్లు నియోజిక వర్గాన్ని అభి వృద్ధి చేయడంలో వైఫల్యం చెందా రని విమర్శించారు. ప్రజలు అధికారాన్ని కట్టబెడితే ప్రొద్దుటూరును అభివృద్ధి చేయకపోగ అసాంఘీక కార్య క్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారని అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల కార్యా లయం లోనూ విచ్చలవిడిగా అవినీతి పెరిగిపోయిం దన్నారు. వైసీపీ పాలనలో ఇసుక మాఫియా, భూమాఫియా, ప్రతిపక్షాలపై పోలీసులపై కూడ దాడులతో అరాచక పాలన కొనసాగుతుందని విమర్శించారు. సంవత్సరానికి 500కోట్ల రూపాయలు అబివృద్ధికి నిధులు తెస్తామని చెప్పి రాబట్టడంలో ఎమ్మెల్యే అస మర్ధత బహిర్గత మైందన్నారు. ఈ పై అంశాలపై చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలి పారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్‌పై ఎమ్మెల్యే రాచమల్లు వ్యాఖ్యలు చేయ డానికి ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. టిడిపి టికెట్ వైసిపికి సంబంధంలేని విశయం అని, ముందుగా వైసిపి టికెట్‌ఎ తనకు వస్తుందో లేదో ఎమ్మెల్యే చూసుకోవాలని హితవు పలికారు. వైసిపి పాలనలో బీసీలకు రాజ్యాంగ పదవులు ఇచ్చామని తప్పక ప్రేమను వలకబోస్తున్న వైసిపి నాయకులు వారికి అధికారం ఎక్కడిచ్చారో స్పష్టం చేయాలన్నారు. ఇప్పటికైన ప్రజలకు మేలు చేయా లన్న ఆలోచన చేయాలని సూచించారు. లేదంటే వైసిపికి ప్రజలు తగిన రీతిలో బుద్ధిచెప్పే సమయం దగ్గర పడిందని హెచ్చరించారు.

## అంగన్వాడి ఉద్యోగులకు జనసేన మద్దతు

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త



ప్రొద్దుటూరులో అంగన్వాడి కార్మి కులు చేస్తున్న నిరసనకు ప్రొద్దు టూరు నియోజిక వర్గం జన సైనికులు శనివారం అంగన్వాడి ఉద్యోగులతో నిరసనలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ప్రొద్దు టూరు జనసేన నాయకుడు జిలాన్ బాషా మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు అంటే మన కుటుంబ సభ్యులతో సమానమని వారు చేస్తున్న డిమాండ్లలో ప్రతీది వారి హక్కు, వారి అభ్యర్థ నను ప్రభుత్వం బేషరతుగా అంగీకరించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జీలాన్ బాష, ప్రసాద్, రామాజి, లక్ష్మన్ సింగ్, జనసైనికులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో వైకుంఠ ఏకాదశి మహోత్సవము

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త



మార్గశిర మాసంలో వచ్చే పవిత్ర పుణ్య పర్వదినం వేకుంఠ ఏకాదశి పర్వ దినం సంధ ర్భంగా శనివారం ప్రొద్దుటూరు పట్టణ వైష్ణ వా లయాలన్ని హరి నామ స్మరణతో తెల్లవారు జాము నుంచే మార్మో గాయి. పట్టణ పరిధిలోని బొల్లవరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, పాత మార్కెట్ లోని శ్రీమహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయం, లలితా దేవి, రతనాల వెంకటే శ్వర స్వామి(అన్నా చెల్లెలు) వారి ఆలయంలో ఆలయ మూల విరాట్టులకు ప్రత్యేక గోక్షీర, పంచామృతి అభిషేకాలు, విశేష పుష్పా లంకరణ, తులసీ మాల సమర్పణ, పూజలు, మహానివేదనం, మహా మంగళ హారతి నిర్వ హించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తుల రాకతో క్యూలైన్లు హోరెత్తాయి. గోవిందనామ స్మరణ చేస్తూ క్యూలైన్లు పోటె త్తాయి. గోవింద నామ స్మరణలు చేస్తూ భక్తులు స్వామివారికి దర్శించుకొని ఉత్తర ద్వారా ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక క్యూలైన్లు, చలువపందిళ్ళ ఏర్పాటుచేశారు. పాల్గొన్న భక్తులు స్వామి వారికి కాయ, కర్పూరం సమర్పిం చుకొని చల్లగా కాపాడాలని వేడుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు.

## పూర్వ విధ్యార్థులు పుస్తకాల వితరణ

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త



వైఎస్సార్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ యోగివేమన యూనివర్సిటీ ఎలక్ట్రా నిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన జి.సంతోష్ కుమార్ జి.మాధవి అనే విధ్యార్థిని విధ్యార్థులు సుమారు రూ. 15000 విలువ చేసే 25 పుస్తకాలను కళాశాల గ్రంధాలయానికి వితరణగా శనివారం అందచేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య సి.నాగరాజు మాట్లాడుతూ ఇదే విధంగా అన్ని విబాగాల విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడి తర్వాత విధ్య నభ్యసించిన కళాశాలను ఎంతో కొంత తమ వంతు సహాయం అందిం చాలని, అప్పుడే కళాశాల పురోగతి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదేవిధంగా మిగతా డిపార్ట్‌మెంట్‌లను కూడ స్టూడెంట్స్ సేవాదృక్పధాన్ని పెంపొంది వారి వారి డిపార్ట్‌మెంట్ అభివృద్ధిలో పూర్వ విద్యార్థులకు భాగస్వా ములను చేయించి కళాశాలను ముందుకు తీసుకెళతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

రామాపురం, డిసెంబరు 23, ప్రభాతవార్త

ఈనెల 25న జరగనున్న క్రిస్మస్ వేడుకలను ముందస్తుగా శని వారం మండల ఉపాధ్యక్షుడు రవి శం కర్‌రెడ్డి, ఎంపీడీవో హైదర్‌వల్లీ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది కేకులు కట్ చేసి ఘనంగా జరుపు కున్నారు. అనంతరం వారు మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావాలతో మెలగాలని తెలిపారు. దేవుడు అందరికి ఒక్కరే అని ఏ మతం వారు అయినా దేవున్ని ఎంచుకొని ప్రార్తనలు చేస్తార న్నారు. కార్యక్రమంలో ఈపీఆర్డీ ఉషారాణి, రాజేష్, నలుగుట్టపల్లె పంచాయతీ కార్యదర్శి విమలకుమారి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ కన్సలైంట్ బోర్డు మెంబరుగా ఎర్రదాసరి చలపతిరావు

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 23, ప్రభాతవార్త



అనిబిసెంట్ మున్సిపల్ దివ్యాంగుల వయోవృద్దుల సొసైటీ ఆధ్వర్యంలో శనివారం గుంతకల్లు డివిజన్ ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ కన్సల్టెంట్ బోర్డు మెంబరుగా ఎంపి కైన ఎర్రదాసరి చలపతిరావును సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్ మాట్లాడుతూ దివ్యాంగుడైన వై.చలపతిరావు ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ బోర్డు కన్సల్టెంట్ బోర్డు మెంబరుగా నియమించడం ఆనందకరమైన విషయమని శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి దివ్యాంగుల సమస్యలు తీసుకెళ్లి నెలసరి పింఛను రూ.10వేలు ఇచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. చలపతిరావు మాట్లాడుతూ ప్రొద్దు టూరు రైల్వేస్టేషన్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటానన్నారు. త్వరలో సీఎంను కలిసి దివ్యాంగుల పెన్షన్ కూడా పెంచాలని కోరుతానన్నారు. కార్యక్రమంలో దివ్యాంగ నాయకులు రాష్ట్ర ఉపా ధ్యక్షులు షేక్ ఖాజా మోహిద్దీన్, ప్రధాన కార్యదర్శి రషీద్, ముబారక్, కొండమ్మ, మహేష్‌కుమార్, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## నారాయణ కళాశాలలో రైతు దినోత్సవ వేడుకలు, సెమీ క్రిస్మస్ వేడుకలు

రామాపురం, డిసెంబరు 23, ప్రభాతవార్త



పట్టణంలోని బోస్‌నగర్‌లో గల నారాయణ పాఠశాలలో శని వారం కిసాన్ దివస్ పురస్కరించు కొని రైతు దినోత్సవ వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులను పంట పొలాల వద్దకు తీసు కెళ్లి వ్యవసాయ విధానాలను వివ రించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ఏజీఎం శంకర్‌రెడ్డి పాల్గొ ని ప్రసంగించారు. ప్రిన్సిపల్ ఖాదర్ వలీ మాట్లాడుతు ఇటువంటి కార్య క్రమాల ద్వారా విద్యార్థుల్లో జ్ఞానాన్ని జీవన విధానాన్ని పెంపొందించవచ్చన్నారు. అనం తరం పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యా ర్థులు శాంతక్లాజ్, దేవదూతల వస్త్ర ధారణతో అలరించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమాల్లో వైస్ ప్రిన్సిపల్ యువరాజ్, సుగుణ వేణి, నందిని, ఏవో నరసింహులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు

కడప వైద్యవిభాగం, డిసెంబరు 23, ప్రభాతవార్త



కడప నగరంలో 32వ డివి జన్‌లో విజయలక్ష్మీ ఆధ్వర్యంలో శనివారం 50 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరె డ్డి, కడప ఇన్‌ఛార్జి మాధవి రెడ్డి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర ఓ జైత్రయాత్ర కావాలి

### – స్పెషల్ ఆఫీసర్ సందప్ప

తంబళ్లపల్లె, డిసెంబరు 23, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం సంకల్పిం చిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ఓ జైత్రయాత్రలా చేపట్టాలని ప్రత్యేక అధికారి, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప అధికారులను ఆదేశించారు. శనివా రం ఆయన ఎంపీడీవో సురేంద్ర నాథ్‌తో కలిసి అధికారులతో సమీక్ష జరిపారు. ఈనెల 27 నఉంచి వికసిత్ భారత్ సంకల్పయాత్ర బాలిరెడ్డిగారిపల్లె పంచాయతీల్లో ప్రారంభమై జనవరి 6వ తేదీన తంబళ్లపల్లెలో ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికార యంత్రాంగం పంచాయతీలలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను గ్రామ సభల్లో వివరించాలన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలో 17 మంది నోడల్ అధికారులు, సిబ్బంది కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని హెచ్చరించారు. ఈ సమీక్షలో ఎంఈవో త్యాగరాజు, ఏపీవో అంజనప్ప, ఏఈలు హరినాథ్ పాల్గొన్నారు.

## ప్రసన్న వేంకటేశ్వర ఆలయంలో వైకుంఠ ఏకాదశి

తంబళ్లపల్లె, డిసెంబరు 23, ప్రభాతవార్త



తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెలో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో టీటీడీ ఆధ్వర్యంలో వైకుంఠ ఏకా దశి భక్తులు వైభవంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా వెంకటే శ్వర స్వామికి ప్రత్యేక పుష్పాలం కరణ, తులసి మాల ధారణ, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసా దాలు అందజేశారు. మండలంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, తంబళ్ల పల్లె రామాలయం, సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహణతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## రాజంపేటలో వైకుంఠనాధుని గ్రామోత్సవం

రాజంపేట అర్బన్, డిసెంబరు 23 ప్రభాతవార్త

రాజంపేటలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. వెంకట రాజంపేటలో తెల్లవారుజామునుంచే ముక్కోటి పర్వదిన వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలిలో పురాతన వరదరాజస్వామి ఆలయంలో కళ్యాణోత్స వం వైభవంగా జరిగింది. రాజంపేట పట్టణంలో అయ్యప్పసేవా సమా జం ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప గుడి నుంచి వైకుంఠనాధుడి గ్రామోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధాన రహదారి, ఆర్ఎస్‌రోడ్డు, నూనెవారిపల్లెరోడ్డు, ఎస్‌వి నగర్‌లలో గ్రామోత్స వాన్ని నిర్వహించారు. సప్త అశ్వాల రథంపై లక్ష్మీ సమేత విష్ణుమూర్తిని ఊరేగించారు. కొలిమివీధి రామాలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామోత్స వంలో అయ్యప్ప ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ పాలప్రకాష్, ఆలయ గురు స్వాములు సత్యనారాయణ, నాగరాజు, చంద్రమౌళి, వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు సుధా స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిఎంను కలిసిన ఆకేపాటి విక్రమ్‌రెడ్డి

రాజంపేట అర్బన్, డిసెంబరు 23 ప్రభాతవార్త



జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని బెరైటీస్ మైనింగ్ వ్యాపారి, ఎంప్రెడా ఎండి ఆకేపాటి విక్రమ్‌రెడ్డి శనివారం కలిశారు. ఎయిర్‌పోర్టులో సిఎంతో భేటీ అయ్యారు. కొద్దిసేపు సిఎం, విక్రమ్‌రెడ్డి ఏకాంతంగా మాట్లా డారు. చర్చల శారాంశంపై స్పష్టత లేదు. రాజంపేట నియోజక వర్గంలో పరిస్థితిపై సిఎం అడిగినట్లు సమాచారం. రైల్వేకోడూరులో పార్టీ పరిస్థి తుల గురించి చర్చించినట్లు తెలిసింది. చర్చల సారాంశంపై స్పష్టత లేకపోయినా కొత్త అభ్యర్థుల అన్వేషనలో జగన్ దూకుడుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే టిక్కెట్ విషయంపై ఇరువురి మధ్య ఎలాంటి చర్చ జరగలేదని విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.

## కొల్లంకు క్రైస్తవులచే ఘన సన్మానం

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణం లోని అతి పురాతన క్రైస్తవ దేవాలయమైన లూథరన్ చర్చిలో శుక్రవారం సాయం త్రం వైసిపి నేత, పుల్లంపేట నాయకులు కొల్లం గంగిరెడ్డికి క్రైస్తవులచే ఘన సన్మానాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా గంగిరెడ్డిని గజమాలలు, శాలువాలతో సంఘస్తులు సన్మానించారు. ఈ సందర్భం గా కొల్లం గంగిరెడ్డి మాట్లాడుతూ తనపై క్రైస్తవులు చూపిస్తున్న అభిమానం మరువరానిదని, అన్నివేళల్లో వారికి అందుబాటులో ఉండి సేవలను కొనసాగిస్తా నని గంగిరెడ్డి పేర్కొన్నారు. తన అన్న కీ.శే. కొల్లం బ్రహ్మానందరెడ్డి మాదిరే ప్రజాసేవకు అంకితమై పనిచేస్తానని క్రైస్తవులకు సూచించారు. అదేవిధంగా క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని పండుగ రోజు వెయ్యి మందికి భోజన సౌకర్యాలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పాలెం భాను, వేడుక రాజారత్నం, తిప్పన సాల్మన్, చంద్ర, వేడుక సంతోష్, ప్రకాష్, బాలిశెట్టి హరి, రంగారెడ్డి, పఠాన్‌మౌలా తదితరులు పాల్గొన్నారు.

## పుట్టా సమక్షంలో 60 కుటుంబాలు టిడిపిలో చేరిక

మైదుకూరు డిసెంబరు 23,ప్రభాతవార్త



మైదుకూరు మునిసిపాలిటి పరిధిలోని 22వ వార్డు విలియమ్స్ నగర్ అరుంధతి నగర్‌లోని దాదాపు 60 కుటుంబఆలు శనివారం పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో పసల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో టిడిపి కండవ కప్పు కున్నారు, అనంతరం శ్యాంసుందర్ మాట్లాడుతు 2014లొ 2019లొ నేను వైసిపి ప్రభుత్వంలో పని చేసానని అయినా ప్రస్తుత ఎమ్మెల్యే మమ్ములను పట్టించు కోవడం లేదని మా కాలనీలో డ్రైనేజీ రోడ్ల గురించి అడిగిన పట్టించుకోక పోగ మాపైననే నిందలు వెస్తూన్నారన్నారు, కాబట్టి అభివృద్ధి చేసే నాయకుడు కావాలని టిడిపిలో చెరుతు న్నట్లు తెలిపారు. పుట్టా సుధాకర్ మాట్లాడుతూ శ్యాంసుందర్ వారి అనుచరులు కలిపి 60 కుటుంబాలు టిడిపి పార్టీలో చేరడం సంతోషంగా ఉంద న్నారు. ముఖ్యంగా శ్యాంసుందర్ ఎమీఆశించకుండా ఎంతో నమ్మకంతో అదికార పార్టీ అయిన వైఎస్సార్ పార్టీని వదిలి టిడిపిలో చేరడమంటే ఆపార్టీ మీద నమ్మకం కోల్పొయి శ్యాం అదే పార్టీలో ఉంటే అభివృద్ధి జరగదనే ఉద్దేశ్యంలో టిడిపి పార్టీలో చెరడం జరిగిందన్నారు. ఈ పార్టీలో కాలనీలను అభి వృద్ధి చేసే భాద్యత తీసుకొని మాపార్టీ రాగానే ఈ రెండు కాలనీలకు కావలసిన వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దాసరి బాబు, ఆకుల క్రిష్ణయ్య, బి.పి. పుధాకర్, పాలమాబు, ధనపాల జగన్, ధనపాల రవి, 10వ వార్డు కౌన్సిలర్ సుబ్బారెడ్డి 21వ వార్డు సులోచన, షరీఫ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు

బద్వేలు డిసెంబర్ 23, ప్రభాతవార్త



స్థానిక తెలుగుగంగ కాలనీలో ఉండే నారాయణ ఒలంపియాడ్ పాఠశాల యందు ముందస్తు క్రిస్మస్ సంబరాలు అంబరాన్ని అంటాయి. పాఠశాల ఆవ రణమంతా క్రిస్మస్ పండుగ వాతావరణంలో కోలాహా లంగా మారింది. విధ్యార్ధిని విధ్యా ర్థులు అందంగా ముస్తాబై వివిధ పాటలకు చక్కగా నృత్యాలు చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు. పాఠశాల ఏజీఎం నజీర్‌ఆహ్మద్ మాట్లాడుతూ క్రిస్మస్ ఏసుక్రీస్తు జణనానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది జరుపుకునే పండుగ అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ కిశోర్ విధ్యార్థులను ఉద్దేశించి మాట్లా డుతూ యేసుక్రీస్తు జన్మదినాన్ని ఎంతో పవిత్రమైన రోజుగా భావిస్తారని అన్నారు. క్రిస్మస్ పండుగ సమయంలో దానధర్మాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, నిస్వార్థంగా ఎవరైతే దేవునికి సేవ చేస్తారో వారికి యేసుక్రీస్తు ప్రభువు ఆశీస్సులు లభిస్తాయని తెలియజేసి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. విధ్యా ర్థులు శాంతాక్లాస్ వేషధారణలో చిన్నారులకు బహుమతులు, స్వీట్లు పంచారు. కార్య క్రమంలో పాఠశాల ఏజీఎం నజీర్‌ఆహ్మద్, ప్రిన్సిపల్ కిశోర్, విధ్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గీతాంజలి హైస్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ సంబరాలు

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త



పట్టణంలోని నెహ్రూ రోడ్డులో ఉన్న గీతాంజలి హైస్కూల్‌లో శనివారం ముందస్తు క్రిస్మస్ సంబ రాలు నిర్వహించారు. ఈ సందర్భం గా కరస్పాండెంట్ సగిలి శివరామి రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రాశస్త్యం గురించి వివరించారు. ప్రేమ దయ కరుణ చిరునవ్వులతో మెదగాలని సూచించారు. పిల్లలతో శాంటా క్లాజ్ వేశధారణ వేయించి చాక్లెట్‌లు పంచారు. పిల్లలతో సమానత్వం, సౌభ్రా తృత్వం సహణం, శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సూర్యకుమారి, విద్యార్థులు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## తిరుమలనాథ స్వామి కళ్యాణం

మైదుకూరు రూరల్,డిసెంబర్23,ప్రభాతవార్త:



కడప జిల్లా మైదుకూరు మండ లం లోని యల్లంపల్లి దగ్గర ఉన్న తిరుమల నాద స్వామికి టి.కొత్తపల్లి, అక్కులాయపల్లి, మైదుకూరులో వున్న బండి కుటుంబ సభ్యుల ఆడ బిడ్డ తిరుమలమ్మ తల్లికి పూజ కార్యక్రమాలు తిరుమల నాద స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపిం చారు. స్వామివారి దర్శనం కోసం రావడం జరిగింది.ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర దర్శనం స్వామి వారు విష్ణువు రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. బారులు తీరిన భక్తులు స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకొని స్వామి ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం తిరు మల స్వామి సన్నిధిలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## కడప రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ మెంబరుగా లక్ష్మణరావు

కడప కార్పొరేషన్, డిసెంబరు 23, ప్రభాతవార్త



బీజేపీ జిల్లా కార్యదర్శి జి.లక్ష్మణరావు ను కడప రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ మెంబరుగా నియమిం చడం జరిగింది. ఈ మేరకు గుంతకల్లు రైల్వే డివిజనల్ మేనే జరు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. శనివారం లక్ష్మణరావు మాట్లాడుతూ కడప నగరంలో గత కొన్ని సంవత్సరాలుగా పార్టీలో నా సేవలను గర్తించి నన్ను ఈ పదవిలో నియమించినందుకు రైల్వే కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పురంధేశ్వరి, జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్‌జిఒ అసోసియేషన్ కార్యదర్శిగా రవివర్మ

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త



ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ కార్యదర్శిగా రవింద్ర వర్మను ఎన్ను కున్నట్లు ఎపి ఎన్‌జిఒ తాలుకా అసోసియేషన్ అధ్యక్షులు పి.ఓబు లేశు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌జిఒ కార్యాలయంలో ప్రత్యేక సమా వేశాన్ని నిర్వహించి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శి రవికుమార్ ఆధ్వర్యంలో కార్యనిర్వాహక సమా వేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎన్నికల అధికారిగా జిల్లా కోశాధి కారి నిత్య పూజయ్య కార్యదర్శిగా రవీంద్రవర్మ, ఉపాధ్యక్షులుగా విజయ్‌కుమార్, జాయింట్ సెక్రటరిలుగా కిరణ్‌కుమార్, ఉషారాణిలను ఎన్నుకున్నట్లు ఓబులేశు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

## నలందాలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

రాజంపేట అర్బన్, డిసెంబరు 23 ప్రభాతవార్త

స్థానిక నలందా విద్యా సంస్థల్లో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు వివిధ వేషదారణలో క్రిస్మస్ సంబరాలు ఉట్టి పడేలా వేషదారణ చేసి ఆకట్టు కు న్నారు. కార్యక్రమంలో పధానో పాధ్యా యుడు డి.మురళి, మోహన్, చర్చిఫాదర్ జాన్‌ప్రభాకర్ పాల్గొన్నారు.

**పాసుపోర్టు పోయినది**

నూరంగారి బషీర్ తండ్రి బడేసాబ్ అడ్రస్ : 2/97, పందిళ్లపల్లి గ్రామం, కమలాపురం మం॥ వైయస్ఆర్ కడప జిల్లా ఏపి. పందిళ్లపల్లి సర్కిల్ వద్ద జిరాక్స్ తీసుకుని వెళ్తుండగా నా పాస్ పోర్టు పోయినది. నెం.E 9293318 దొరికిన వారు పై అడ్రస్‌కు తెలుపవలెను.

## నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

కలికిరి, డిసెంబరు 23, ప్రభాతవార్త:

కలికిరి-పీలేరు రోడ్డు మార్గంలో ఉన్న అజయ్ ఫంక్షన్ హాలులో ఈనెల 24వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు జరగనున్న నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ సభను విజయవంతం చేయాలని కలికిరి మండలం టూవీలర్ అసోసియేషన్ నాయకులు ఎస్.జావీద్, ఎస్.చాన్‌బాషా, ఎస్.గౌస్‌లు తెలిపారు. ఈ సమావేశానికి వాయల్పాడు సీఐ సురేష్‌కుమార్, కలికిరి ఎస్సై ఎస్‌కె రహీముల్లాలు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. అలాగే నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎస్.సుభాని, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అస్లాం బిగ్‌తో పాటు రాష్ట్ర నాయకులు సాంబశివరావు, ఉపాధ్యక్షులు బాదుర్‌ఖాన్, పలువురు నాయకులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి టూవీలర్ మెకానిక్ సంఘం నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## హాకీలో విజయం సాధించాలి

కలికిరి, డిసెంబరు 23, ప్రభాతవార్త:

జేఎన్‌టటీయూ అనంతపురం హాకీ జట్టు జేఎన్‌టీయూ కలికిరి కళాశాలలో ఒక వారం రోజుల పాటు శిక్షణ పొంది అంతర్ విశ్వవిద్యాలయాల హాకీ పోటీల లో ఈనెల 24 నుంచి 30 వరకు భారతి దాసన్ యూనివర్సిటీ తమిళనాడులో జరిగే ఈ పోటీలలో గెలుపొంది కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు మరియు వైస్ ప్రిన్సిపల్ త్యాగరాజన్‌లు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఫిజికల్‌డైరెక్టర్ శ్రీరామ్ పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

### పట్టణంలో కిటకిటలాడిన ఆలయాలు

మదనపల్లె, డిసెంబర్ 23 ప్రభాతవార్త :



వైకుంఠ ఏకాదశి వేడుకలు శనివారం పట్టణంలో వైభవంగా జరిగాయి. పట్టణంలో భక్తులు తెల్లవారుజామునే దర్శనాలకు వెళ్ళడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజామున 3గంటల నుంచి సాయంత్రం వరకు ఆలయాలు భక్తులతోనే నిండి ఉన్నాయి. ప్రధానంగా శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వారం ఏర్పాటు చేయడంతో భక్తులు క్యూలైన్‌లో నిలబడి స్వామివారిని దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దీంతో పాటు అనపగుట్ట సమీపంలోని శ్రీవారినగర్‌లో వెలసియున్న శ్రీ అభయ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున స్వామివారికి అభిషేకాలు ఘనంగా జరిగాయి. 5గంటల నుంచి ఉత్తరద్వారం ప్రవేశం చేసి స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు రమేష్‌స్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. చిప్పిలిలోని సత్యనారాయణస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోవర్ధనగిరిలోని శ్రీకృష్ణ ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పలువురు ప్రముఖులు, మాజీ ఎమ్మెల్యేలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఆలయాల్లో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల కబ్జాపై సిపిఐచే ధర్నా

మదనపల్లె, డిసెంబర్ 23 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని బికెపల్లె కాలనీలో ఇందిరమ్మ ఇండ్లు కబ్జాకు గురవుతున్నాయని శనివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ నాయకులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి.క్రిష్ణప్ప మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో సుమారు 40ఇండ్లు కబ్జా చేసి అక్రమంగా విక్రయాలు జరుపుతున్నాయని ఆరోపించారు. రెవెన్యూ అధికారుల అండదండలతోనే కబ్జాలకు గురై ఇండ్లు విక్రయాలకు గురవుతున్నాయని తెలిపారు. కబ్జాదారులు దౌర్జన్యంగా కాలనీ ఇండ్లను అన్యాక్రాంతం చేస్తూ ఇష్టానుసారం విక్రయాలు జరుపుతున్నారన్నారు. అదే విధంగా అనధికార లేవుట్లు అక్రమ కట్టడాలు చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. అక్రమ కట్టడాలు అక్రమ కబ్జాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, గోపాల్, ఉమా, కుమారమ్మ, నాగరాజు, నీలమ్మ, వెంకటేష్, గోపాల్‌లు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాబోయేది టిడిపినే

### రాజంపేట ఎంపి అభ్యర్థి సుబ్రమణ్యం

మదనపల్లె, డిసెంబర్ 23 ప్రభాతవార్త :



వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీయే అధికారంలోకి రాబోతుందని రాజంపేట ఎంపి అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యం తెలిపారు. శనివారం ఆయన పట్టణంలోని టిడిపికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు దొమ్మలపాటి రమేష్, షాజహాన్‌బాషా, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, ఆర్‌జె.వెంకటేష్‌లతో పాటు జనసేన పార్టీ గంగారపు రాందాస్‌చౌదరి, శ్రీరామరామాంజనేయులను వేర్వేరుగా కలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలే తెలుగుదేశంపార్టీని గెలిపిస్తాయన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు రాజంపేట పార్లమెంటు పరిధిలో టిడిపి, జనసేనలతో కలసి పనిచేయడం జరుగుతుందన్నారు. వైకాపా ప్రభుత్వంతో ప్రజలు విసుగు చెందారన్నారు. తెలుగుదేశంపార్టీని ఆదరించి మళ్ళీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును ప్రజలు గెలిపిస్తారన్నారు. ఈసందర్భంగా నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో నాయకులు సీడ్ మల్లికార్జుననాయుడు, ఎస్ఎ.మస్తాన్, దొరస్వామినాయుడు, జనసేన దారం అనిత, జంగాల శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్డన్‌వ్యాలీ బిఈఎస్‌లో క్రిస్మస్ వేడుకలు

కురబలకోట, డిసెంబర్ 23 ప్రభాతవార్త :



మండలంలోని అంగళ్ళుకు సమీపాన ఉన్న గోల్డన్‌వ్యాలీ విద్యాసంస్థలలోని బిఈఎస్ మోడల్‌స్కూల్‌లో శనివారం సాయంత్రం క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులకు ఏంజెల్ వేషణదారులలో షాంట్ల వేషదారణలతో పాల్గొని వేడుకలను నిర్వహించారు. విద్యార్థులకు క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులును అందజేశారు. ఈ వేడుకల్లో గోల్డన్‌వ్యాలీ విద్యాసంస్థల అధినేత ఎన్‌వి.రమణారెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హోటల్‌లో అగ్నిప్రమాదం

కురబలకోట, డిసెంబర్ 23 ప్రభాతవార్త :



కురబలకోట మండలం అంగళ్ళుకు సమీపంలో ప్రైవేటు కళాశాల వద్ద శుక్రవారం రాత్రి నాగా హోటల్‌లో అ గ్నిప్రమాదం జరిగింది. పి.రవికుమార్‌కు చెందిన ఈ హోటల్‌లో విద్యుత్ షార్టు షర్కూట్‌తో ప్రమాదం జరగడంతో కొన్ని ఇంటిపత్రాలతో సహా విలువైన వస్తువులు కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో రెండులక్షలకు పైగా ఆస్థినష్టం జరిగినట్లు బాధితులు తెలపారు.

## వైఎస్ఆర్ కిట్లుతో సంపూర్ణ ఆరోగ్యం

### ఐసిడిఎస్ పీడి ధనలక్ష్మి

మదనపల్లె, డిసెంబర్ 23 ప్రభాతవార్త :



వైఎస్ఆర్ సంపూర్ణ కిట్లుతో బాలింతలు, గర్భవతులు ఆరోగ్యవంతులుగా ఉంటారని శిశుసంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ధనలక్ష్మి తెలిపారు. శనివారం పట్టణంలోని గాంధీపురం, గాండ్లవంక, కుమారపురం, అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ మూడు కేంద్రాల పరిధిలోని 64మంది గర్భవతులు, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణకిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ కేంద్రాలకు కేటాయించిన సచివాలయ ఉద్యోగులు అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించి పిల్లలు హాజరయ్యేటట్లు చూడాలన్నారు. వైఎస్ఆర్ కిట్లు కూడా సకాలంలో పంపిణీ చేయాలన్నారు. ప్రతిరోజూ ఉదయం 9గంటల నుంచి 12.30 గంటల వరకు కేంద్రాలను తెరవాలని చెప్పారు. పదిమంది తల్లులకు వైఎస్ఆర్ సంపూర్ణకిట్లు, 5లీటర్ల పాల ప్యాకెట్ పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుజాత, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## ఆడదాం ఆంధ్రాపై పట్టణంలో ర్యాలీ

మదనపల్లె, డిసెంబర్ 23 ప్రభాతవార్త :



ఆడదాం అంధ్రాపై పట్టణంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. సబ్‌కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఉదయం 8.30గంటలకు త్రికేరన్ జరిగింది. ర్యాలీలో ఆర్డీఓ ఎంఎస్.మురళి సబ్‌కలెక్టర్ కార్యాలయం నుంచి జడ్పిహైస్కూల్ వరకు జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించినా ఆడుదాం ఆంధ్రాలో యువతీ యువకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రతి సచివాలయ పరిధిలోనూ ఆడుదాం ఆంధ్రాలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, తహశీల్దార్ మహబూబ్‌చాంద్, ఎండిఓ బానుప్రసాద్, వివిధశాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళ హత్యకేసులో నిందితుడు ఆరెస్ట్

మదనపల్లెక్రైం, డిసెంబర్ 23 ప్రభాతవార్త :



మహిళ హత్యకేసులో నిందితుడిని శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తాలుకా సిఐ ఎస్.శేఖర్ తెలిపారు. సిఐ కథనం మేరకు వివరాలిలా వున్నాయి. కురబలకోట మండలం దొమ్మన్నబావికి చెందిన ఎనుమల శ్రీనివాసులు (36) మదనపల్లెలో రోడ్లపై పనికిరాని వస్తువులు ఏరుకుని గుజిరిదుకాణంలో అమ్ముకుని జీవనం సాగిస్తున్నాడు. అలాగే నిమ్మనపల్లి మండలం తవళంకు చెందిన భూదేవి భర్త శ్రీనివాసులు మృతి చెందటంతో అమె జీవనోపాధి కోసం మదనపల్లెకు చేరుకుని రోడ్లపై పనికిరాని వస్తువులు ఏరుకుని అమ్ముకుంటోంది. ఈ క్రమంలో వీరిద్దరికి పరిచయం ఏర్పడటంతో ఏడాది నుంచి సహజీవనం సాగిస్తున్నారు. అయితే భూదేవి ఇటీవల మరోక వ్యక్తితో చనువుగా వుండటంతో అనుమానం పెంచుకున్న శ్రీనివాసులు, భూదేవితో ఘర్షణపడేవాడు. 10రోజుల క్రితం శ్రీనివాసులు, భూదేవిని తట్టివారిపల్లి చెరువు వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ ఇద్దరు ఘర్షణ పడ్డారు. ఆసమయంలో శ్రీనివాసులు బండరాయితో భూదేవి తలపై బలంగా కొట్టడంతో అమె అక్కడికక్కడే మృతి చెందింది. వారం రోజుల క్రితం భూదేవి మృతదేహం పడివుండటం గమనించిన స్థానికులు తాలుకా పోలీసులకు సమాచారం ఇవ్వటంతో సిఐ శేఖర్ సంఘటనా స్థలంకు చేరుకుని పరిశీలించారు. అనుమానస్పద కేసు నమోదు చేసిన సిఐ, దర్యాప్తులో హత్యగా తెలటంతో నిందితుడు శ్రీనివాసులుని అదుపులోకి తీసుకుని విచారించగా, తానే హత్యచేసినట్లు నిందితుడు అంగీకరించాడు. దీంతో అతన్ని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

## సైన్స్‌ఎగ్జిబిషన్‌లో సత్తాచాటిన బడికాయలపల్లి ఉపాధ్యాయుడు

మదనపల్లెక్రైం, డిసెంబర్ 23 ప్రభాతవార్త :



జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో బడికాయలపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల గణిత ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ మొదటిబహుమతిని సాధించారు. శనివారం రాయచోటిలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో చంద్రశేఖర్ తయారు చేసిన నెంబర్‌బోర్డుకు ప్రథమబహుమతి రావటం జరిగింది. దీంతో అయనకు జిల్లాఅధికారులు చంద్రశేఖర్‌కు అవార్డు అందజేశారు. మొదటిబహుమతి సాధించిన ఉపాధ్యాయుడిని అభినందించారు.

## ప్రపంచ స్ట్రెంత్ లిఫ్టంగ్‌లో విద్యార్థి ప్రతిభ

కురబలకోట, డిసెంబర్ 23 ప్రభాతవార్త :



10వ ప్రపంచ స్ట్రెంత్ లిఫ్టింగ్ ఇన్‌క్లైమ్ పోటీలలో మిట్స్ కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం బిటెక్ మెకానికల్ విద్యార్థిన ఎం.సాయినాథ్ ప్రతిభ కనపరిచారు. హైదారాబాద్ లోని ఎల్‌బి స్టేడియంలో జరిగిన 2020-23 పదవ ప్రపంచ స్ట్రెంత్ లిఫ్టింగ్ ఇన్‌క్లైమ్ చాంపియన్ సిప్ట్ పోటీలలో ఈ విద్యార్థి ప్రతిభ కనపరచి రెండవ స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ విద్యార్తి పోటీలలో బెంచ్‌ప్రెస్ చాంపియన్ షిప్‌ను కైవసం చేసుకొనడంతో రెండు వెండిపతకాలు సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ విద్యార్తినిని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, కళాశాల ప్రిన్సిపాల్ ఫిజికల్ డైరెక్టర్‌లు అభినందించారు.

## దళితులకు అన్యాయం చేస్తే ఊరుకోం

### సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు

కేవి.పల్లె, డిసెంబరు 23 ప్రభాతవార్తః

మండలంలోని ఎంవి.పల్లె గ్రామ పంచాయతీ లోని దళితుల భూమి, దొమ్మర వాళ్లకు సంబంధించిన భూములను తహాశీల్దారును అడ్డుపెట్టుకుని కబ్జా చేసినటువంటి వారిపై కేసులు నమోదుచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు డిమాండు చేశారు. స్థానిక పీలేరు సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎంవి.పల్లె గ్రామ పంచాయతీ నెంబరు 1211 , దొమ్మర వాళ్ల 80 సంవత్సరాలు నుంచి అనుభవిస్తున్న 10 ఎకరాల 30 సెంట్లు భూమిని తహాశీల్దారు సూచనలు మేరకు ఆభూమిని అధికారికంగా ఏవిధంగా పొందాలనే విషయం తెలుసుకుని ఆభూమిలో అనుభవిస్తున్న వారిని కూడా రానీయకుండా చట్ట ప్రకారం 144 సెక్షన్ పెట్టించి దొమ్మర వాళ్లను పోలీసుల చే బెదిరించడం జరిగిందన్నారు. పై విషయాలపై కలెక్టర్ స్పందించి గ్రామ సభ నిర్వహించి విచారణకు ఆదేశించి వాస్తవాలు తెలుసుకుని ఎవరైతే అధికార దుర్వినియోగంకు పాల్పడ్డారో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈకార్యక్రమంలో టీఎల్ వెంకటేష్, నరసింహులు,శ్రీరాములు పాల్గొన్నారు.

## శిల్పారామంలో రెండురోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల, డిసెంబర్ 23, ప్రభాతవార్త :

పులివెందుల శిల్పారామంలో ఆది, సోమవారాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పరిపాలనాధికారి సుధాకర్ తెలిపారు. సందర్శకులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

కురబలకోట, డిసెంబర్ 23 ప్రభాతవార్త :



మండలంలో వైకుంఠ ఏకాదశిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువజామున ప్రజలు తెట్టులోని శ్రీసంతాన వేణుగోపాల్‌స్వామి ఆలయానికి విచ్చేసి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు స్వామిదర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదలు అందజేశారు. కార్యక్రమాన్నిఆలయ ఛైర్మెన్ జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్‌తెట్టు మనోహర్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు.

## శ్రీలక్ష్మీ జనార్ధన్‌స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి

రామసముద్రం,, డిసెంబర్ 23 ప్రభాతవార్త :



మండలంలోని శ్రీ లక్ష్మీ జనార్ధనస్వామి ఆలయం నందు శనివారం ముక్కోటి ఏకాదశి ఘనంగా నిర్వహించారు. స్వామివారికి వేకువజామునే అర్చకులు సుప్రభాత సేవతో మేలుకొలుపు వేదమంత్రాలతో అభిషేకాలు నిర్వహించారు. ఉదయం ఐదు గంటలకే స్వామివారిని ఊరేగించి ఉత్తరద్వారంలో స్వామివారిని కొలువుతీర్చి స్వామిదర్శనార్థం కల్పించారు. లక్ష్మీజనార్థన్‌స్వామి ఆలయంలో రాష్ట్ర బిసి వైసివైపి పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు పార్థసారధి బట్టర్, కులశేఖర్, తిన్నిలిస్వామి పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

ములకలచెరువు, డిసెంబర్ 23 ప్రభాతవార్త :



ములకలచెరువు మండలంలో శనివారం పలు ఆలయల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. కనుగొండలో వెలసిన రాయస్వామి ఆలయం, స్థానిక కరెంటు కార్యాలయం సమీపాన వెలసిన చౌడేశ్వరీ ఆమ్మవారి ఆలయంలో సుప్రభాతనసేవ అనంతరం స్వామివారికి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉత్సవ మూర్తులను పల్లకిసేవలో ప్రతిష్టించిన అనంతరం ఉత్తరద్వార దర్శనం కల్పించారు. శనివారం తెల్లవారుజామున భక్తులు గోవిందనామస్మరణలతో దేవాలయాలు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## యాచకులకు దుప్పట్లు పంపిణీ

మదనపల్లెక్రైం, డిసెంబర్ 23 ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద రిటైర్డు ఐఎన్‌జి బ్యాంకు ఉద్యోగి బివి.రమణ శనివారం యాచకులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఉద్యోగ విరమణ అనంతరం ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే అనాథాశ్రమ చిన్నారులకు, యాచకులకు దాదాపు 120మందికి దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సేవా కార్యక్రమాలు ప్రతి ఏటా కొనసాగిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మెన్ రెడ్డప్పరావు, ఈఓ రమణ, ఎల్ఐసి రామ్మోహన్, బాలాజి, మురళి, విజయకుమారి, గౌతమి, సందీప్ పాల్గొన్నారు.

## పారదర్శకంగా టోకన్లు పంపిణీ

### తహశీల్దారు ధనుంజయులు

పీలేరు, డిసెంబరు 23 ప్రభాతవార్తః



లబ్దిదారులు అందరికి జగనన్న కాలనీ లేఅవుట్‌లలో ఏపీఐఐసీ లేఅవుట్‌లో 4వ విడత ఇంటి జాగాల పట్టాల పంపిణీ నిమిత్తం ముందుగా లబ్దిదారుల సంతప్తికోసం లాటరీ పద్దతిలో టోకన్లు పంపిణీ జరిగిందని తహశీల్దారు ధనుంజయులు తెలిపారు. 3300 పట్టాలు లబ్దిదారులకు సిద్దంగా ఉండగా అందులో శనివారం 1600 టోకన్లు పంపిణీ చేయడంలో లబ్దిదారులందరూ టోకన్లు తీసుకుని సంతప్తి చెందారు. వీరందరూ నేడు వారికి కేటాయించిన లేఅవుట్ల వద్దకు విచ్చేసి సంబంధిత పట్టాలను పొందాలని తెలిపారు. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, కలెక్టర్ గిరీషా పీఎస్ విచ్చేసి లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేస్తారని తెలిపారు. ఎస్సై నరసింహుడు టోకన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రజలుకు ఇబ్బందులు కలగకుండా సిబ్బందిచేసహాయ చర్యలు చేపట్టారు. ప్రజలందరూ సంతప్తికరంగా టోకన్లు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

## దివంగతనేత పీవీ నరసింహారావు వర్ధంతి

### తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డితో పాటు అమరనాథరెడ్డి

పీలేరు, డిసెంబరు 23 ప్రభాతవార్తః



మాజీ ప్రధానమంత్రి పీవీ.నరసింహారావు 19వ వర్ధంతి సందర్భంగా నెక్లస్ రోడ్డులోని పీవీ.ఘాట్ వద్ద తెదేపా జాతీయ ప్రదాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, తనయుడు నల్లారి అమరనాథ్‌రెడ్డితో పాటు ఆయన నివాళులు అర్పించారు. పేదలకు భూములు అందుబాటులోకి తీసుకొచ్చి పంచడానికి సంక్షేమ పథకాలు అందించడంలో పీవీ. నరసింహారావు తెలుగు రాష్ట్రాల్లో బలమైన పునాదులు వేశారని వ్యాఖ్యానించారు. వారు మన మద్య లేకపోయిన వారు చేపట్టే సంస్కరణలు ఆచరణలో ఉన్నాయని దివంగత నేత మాజీ మంత్రి నల్లారి అమరనాథరెడ్డి కుటుంబానికి బలమైన బంధాలు ఉండేవని గుర్తుచేశారు.

## వగళ్ల సర్పంచి రామకొండారెడ్డి సతీమణిని పరామర్శించిన గజ్జల శీనురెడ్డి

కేవి.పల్లె, డిసెంబరు 23 ప్రభాతవార్తః



మండలంలోని వగళ్ల సర్పంచి రామకొండారెడ్డి సతీమణికి గుండెనొప్పి రావడంతో హైదరాబాదులో ఆసుపత్రిలో చేర్పించటం జరిగింది. వారిని హైదరాబాదు ఆసుపత్రిలో కేవి.పల్లె మండల యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి కలిసి పరామర్శించారు.

## నేడు రాష్ట్రాస్థాయి ప్రైవేటు పాఠశాలల విద్యాసదస్సు

కడప, డిసెంబరు 23 ప్రభాతవార్తః

కడప నగరంలో ఎస్వీ శుభం కన్వెన్షన్ సెంటర్ రాయచోటి కడప నందు ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు పాఠశాలల జాయింట్ యాక్షన్ కమిటీ వారు రాష్ట్రస్థాయి ప్రైవేటు పాఠశాల విద్యా సదస్సు 24వ తేదీ నిర్వహించడం జరుగుతుందని ఏపీ ప్రైవేట్ స్కూల్ జేసీసీ చైర్మన్ లెక్కల జోగి రామ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 500 పైగా పాఠశాల అధిపతులు పాల్గొంటున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆర్జేడి వెంకటకృష్ణారెడ్డి సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అమ్మవరం ప్రభాకర్ రెడ్డి అడ్వకేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల అడ్వైజర్ బతుకు మిల్లి శ్రీ విజయ్ ప్రైవేట్ పాఠశాల ప్రెసిడెంట్ గొల్లపూడి మోహన్ రావు ప్రముఖ మోటివేటర్ నరసింహారెడ్డి కార్యక్రమంలో పాల్గొంటున్నారు కావున జిల్లాలోని అన్ని పాఠశాల కరస్పాండ్ సోదరులు అంతా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

## భరత్ స్పెషాలిటీ హాస్పిటల్లో అరుదైన శస్త్ర చికిత్స

సంబేపల్లె, డిసెంబరు 23, ప్రభాతవార్త:



రాయచోటి పట్టణంలోని ప్రముఖ వైద్య శాల భరత్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యులు నవజాత శిశువుకు అరుదైన శస్త్ర చికిత్స విజయవంతంగా చేయడం జరిగిందని భరత్‌కుమార్ తెలిఎపారు. ఈ సందర్భంగా భరత్‌కుమార్ మాట్లాడుతూ వీరబల్లి మండలానికి చెందిన 40 రోజుల బాలునికి కంజెనిటల్ హెర్నియా (పేగు జారడం) అనే సమస్య తలెత్తడంతో తల్లిదండ్రులు బాధపడుతూ ఉండేవారని వారు చికిత్స కోసం తన ఆసుపత్రికి రావడంతో ఈ అరుదైన ఆపరేషన్ చేసి విజయవంతంగా అతి తక్కువ ఖర్చుతో శస్త్ర చికిత్స చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం బాలుడికి ఎలాంటి సమస్య లేకుండా ఆరోగ్యంగా ఉన్నాడని తెలిపారు.

## కౌలు రైతులకు సూచనలు

కడప, డిసెంబర్ 23 ప్రభాతవార్త :



ఈ రోజు కమలాపురం నియోజకవర్గం కిసాన్‌మోర్చ స్టేట్ ఇన్‌చార్జ్ జి.వి.నగరయోలు కౌలు రైతులకు పలు సూచనలు అందించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా పంటలు వేయాలని, పంటమార్పిడితో అనేక లాభాలు కలవన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదరి ్క సతీష్‌చంద్ర, నియోజకవర్గ కన్వీనర్ చంద్రమోహన్‌రెడ్డి, ప్రభుకుమార్, సుదర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

పీలేరు, డిసెంబరు 23 ప్రభాతవార్తః



వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు ఉపవాస దీక్షలతో ఆలయాల్లో వైకుంఠుని దర్శనభాగ్యం కలిగితే ముక్తిస్వర్గం ప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం, కోటపల్లెలో వెలసిన శ్రీపద్మావతి ఆండాల్ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయం, కడప మార్గంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, మదనపల్లె మార్గంలోని శ్రీచెన్నకేశవస్వామి ఆలయాలు వేకువజాము నుంచే భక్తులతో కిటకిటలాడాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కలకడ మండలంలోని గోపాలపురంలో వెలసిన శ్రీసాయిబాబా ఆలయంలో కలశ స్థాపన గోపూజ ఉత్సవ విగ్రహాలను మేళతాళాలు చెక్క భజనలు, మంగళవాయిద్యాలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.

## శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ అక్షింతలు వితరణ కార్యక్రమం

చిన్నమండెం, డిసెంబర్ 23(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని బలిజపల్లె సీతారామస్వామి గుడిలో వైకుంఠ ఏకాదశి శనివారం జరిగింది. అయోధ్య నుంచి రాష్ట్రాలకు రాష్ట్రాల నుండి జిల్లాలకు, జిల్లాల నుండి మండల కేంద్రాలకు వచ్చిన అక్షింతలు మండలంలోని చిన్నమండెం దేవగుడిపల్లె, కొత్తపల్లె, చాకిబండ, మల్లూరు, వండాడి, దిగువగొట్టివీడు, పడమటికోన, చిన్నర్సుపల్లె, కలిబండ, పొలిమేరపల్లె, బోనమల, కేశాపురం పంచాయతీలకు స్వామి వారి అక్షింతలు చిత్రపటం కరపత్రం ఆయా పంచాయతీలకు ఆ గ్రామంలోని రామాలయ గుడి ఛైర్మన్లకు ప్రజలు బృందాలకు అప్పగించడం జరిగింది. వారు ఈ యొక్క చిత్రపటం కరపత్రం స్వామి వారి అక్షింతలు వారి గ్రామాల్లోని ప్రతి పల్లెకు ప్రతి మిందూ ఇంటికి జనవరి 1 నుండి 5వ తేదీ వరకు చేర్చు విధముగా నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమం రామాలయం గుడి నుండి భజన బృందాలతో ఊరేగింపుగా చిన్నమండెంలోని ఆంజనేయస్వామి దేవాలయం వరకు ఊరేగింపుతో భజనలు చేసుకుంటూ వారికి అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ మహేంద్రరాజు, ఆర్ఎస్ఎస్ శివ, ఆలయ గుడి ఛైర్మన్ నాగభూషణ్, ఎస్ఎస్ఎఫ్ హరి కుమార్, ఎస్ఎఫ్ఎఫ్ రాజశేఖర్, భజన బృందాలు, కార్యకర్తలు ఆధ్వర్యంలో దిగ్విజయంగా నిర్వహించారు.

## కోదండ రామాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

చిన్నమండెం, డిసెంబర్ 23(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని బలిజపల్లెలో గల శ్రీ సీతారామస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైకుంఠ ద్వారం ఏర్పాటు చేసి అంగరంగ వైభవంగా అలంకరణలు చేసి దేవాలయాన్ని ముస్తాబు చేశారు. చిన్నమండెం గ్రామంలోని భక్తులు విరివిగా పాల్గొని శ్రీ రామస్వామి కృపకు పాత్రులయ్యారు. బలిజపల్లె ప్రజలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కోరిన కోర్కెలు తీర్చే కోదండ రాముని ఆశీస్సులు ప్రజలకు కలగాలని వారు కోరారు. కోదండరాముని ఆశీస్సులు లభించాయని ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరిచారని ఆలయ కమిటీ సభ్యులు, బలిజపల్లె ప్రజలు తెలియజేశారు.

## డాల్ఫిన్‌డేల్ పాఠశాలలో సెమి క్రిస్మస్ వేడుకలు

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని డాల్ఫిన్‌డేల్ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ పంజం సుకుమార్‌రెడ్డి, ఆయన సతీమణి సృజని ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు యేసుక్రీస్తు పుట్టుక, పశువుల తొట్టి తదితర రూపాలంకరణ చేసి చిన్నారుల చేత చక్కటి అంశాలను ఏర్పాటు చేసి చూపరులను ఆకట్టుకునేవిధంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతియేటా సెమి క్రిస్మస్ వేడుకలను తమ పాఠశాలలో నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలా కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన



చిట్వేలి, డిసెంబరు 23 ప్రభాతవార్త

చిట్వేలి మండల పరిధిలోని జెట్టివారిపల్లె గ్రామంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో బుంగటావుల హరినాథ్ నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నాట్స్ ఉపాధ్యక్షులు బుంగటావుల హరినాథ్ నేతృత్వంలో 312 మందికి ఉచిత కంటి పరీక్షలు, 179 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ శిబిరంలో 53 మంది రక్తదానం చేశారు. అందరికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరినాథ్ మాట్లాడుతూ అమెరికాలో స్థిరపడ్డ మూలాలు గ్రామాల్లో ఉన్నాయని, పుట్టి పెరిగిన గ్రామానికి, ఈ ప్రాంత ప్రజలకు తనవంతు సాయం చేయడం బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. తెదేపా నియోజకవర్గ బాధ్యుడు కస్తూరి విశ్వనాథనాయుడు, కట్టా లోకేష్, కస్తూరి రవి, ధనుంజయ్యనాయుడు, భాస్కర్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలతో శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి

**జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌లో విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం**

**సంబేపల్లె, డిసెంబరు 23, ప్రభాతవార్త:**

వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తి వెలుగులోకి వస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరాం పురుషోత్తం అన్నారు. శనివారం అన్నమయ్య జిల్లా రాయచోటి ఎగువ అబ్బవరం వద్ద గల అర్చన విద్యా సంస్థలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు రూపొందిన పలు నమూనాలు ఆసక్తిగా తిలకించారు. పరిశోధనల పట్ల జిజ్ఞాన పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 30 ప్రాజెక్టులు వచ్చాయని వీటిలో ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు పంపనున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో స్కౌట్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, డీసీఈబీ సెక్రటరీ నాగమునిరెడ్డి, యూటీఎఫ్ నాయకులు రాజా, రమేష్, పీఎస్టీయూ నాయకులు జక్రియా బాషా, జనవిజ్ఞాన వేదిక నాయకులు ప్రకాష్ రెడ్డి, జిల్లా అసోసియేట్ సైన్స్ ఆఫీసర్ రామచంద్ర, ఆప్కాస్ట్ జిల్లా కోఆర్డినేటర్ రవీంద్రారెడ్డి,కలాం విజన్ డైరెక్టర్ వినయ్‌కుమార్, ఆప్కాస్ట్ అకాడమిక్ కోఆర్డినేటర్ రవిశంకర్‌రెడ్డి, అర్చన విద్యా సంస్థల ప్రిన్సిపల్ మౌలాలి పాల్గొన్నారు.

## కొండూరులో వీక్షిత్ భారత్ సత్సంకల్ప యాత్ర

**పెండ్లిమర్రి, డిసెంబరు 23, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి మండలం కొండూరు గ్రామం సచివాలయం వద్ద శనివారం వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం ఈవోపీఆర్డీ శివరామిరెడ్డి ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, సుధాకర్, భాస్కర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఎనిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 18 రకాల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, వాలంటీర్లు, వెలుగు సీసీలు, వీఏఓలు పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**దువ్వూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వివిధ దేవాలయాల్లో శనివారం వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పాత దువ్వూరులో వెలసిన శ్రీ కోదండ రామాలయంలో వైకుంఠ ద్వారం ద్వారా భక్తులకు శ్రీసీతారామలక్ష్మణ ఉత్సవ విగ్రహాలను అలంకరించి దర్శనం కల్పించారు. కోదండరామాలయంలోని విగ్రహాలను వివిధ రకాల పూలతో అలంకరించారు. అలాగే గుడిపాడులోని శ్రీవేంకటేశ్వర ఆలయంలో వైకుంఠ దర్శన ద్వారం ద్వారా దర్శనం కల్పించారు. అభిషేకాలు, జపాలు, గణపతి హోమం, నైవేద్యం, మంగళహారతి, మంత్రపుష్పం, దీక్షాహోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొర్రపాటి సుబ్బయ్య, ఆలయ అర్చకుడు శ్రీధర్‌శర్మ, ఈవో తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక మాంత్రికుడు పి.వి.నరసింహరావు

**వేంపల్లె, డిసెంబర్ 23, ప్రభాతవార్త ః**



ఆర్థిక సంస్కరణల ద్వారా దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి గద్దెనెక్కించిన ఆర్థిక మాంత్రికుడు మాజీ ప్రధాని పి.వి.నరసింహరావు అని ఏపీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. పి.వి.నరసింహరావు 19వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ పి.వి.నరసింహరావు బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుబాషా కోవిదుడు, పరిపాలనాదక్షుడని కొనియాడారు. అలాగే పి.వి.నరసింహరావు ముఖ్యమంత్రిగా భూ సంస్కరణలు అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, నరసింహారెడ్డి, అమర్, ఉత్తన్న, సుబ్బరాయుడు, మహబూబ్‌బాషా, వినయ్, బద్రి, రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**వేంపల్లె, డిసెంబర్ 23, ప్రభాతవార్త ః**



వేంపల్లె శ్రీచైతన్య హై స్కూల్‌లో శనివారం రోజు ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పూరిపాక ఏర్పాటు చేసి అలంకరణ చేశారు. చిన్నారులు క్రిస్మస్ తాత వేషధారణలో అందరినీ అలరించారు. క్రిస్మస్ చెట్టు, క్రిస్మస్ తాత చిత్రాలను విద్యార్థులు తీసుకువచ్చి ప్రదర్శించారు. చిన్నారుల నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగను బాగా జరుపుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యరెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**- తెల్లవారుజామునే భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు**

**పులివెందుల రూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త ః**



పులివెందులలోని వైష్ణవ ఆలయాలలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇక్కడి శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీలక్ష్మీనరసింహస్వామి, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరిదేవి, శ్రీరంగనాథస్వామి ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరారు. ఉత్తరద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించి స్వామివార్లను దర్శించుకున్నారు. వేంకటేశ్వరస్వామి ఆలయంలో వినాయకుడు, శ్రీకృష్ణుడు, సత్యభామ రూపాలను ఏర్పాటుచేసి నిర్వహించిన అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీరంగనాథస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథుని ఉత్సవ విగ్రహానికి కల్యాణం నిర్వహించారు. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

## విద్యాభివృద్ధికి దాతల చేయూత అవసరం

**పులివెందుల, డిసెంబర్ 23, ప్రభాతవార్త ః**



విద్యాభివృద్ధికి దాతల చేయూత అవసరం అని ప్రధానోపాధ్యాయుడు ఆర్.శ్రీనివాస రెడ్డి అన్నారు. తొండూరు మండలంలోని సంతకొవ్వూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 20మంది విద్యార్థులకు కుర్చీల వితరణ కార్యక్రమం నిర్వహించారు. సింహాద్రిపురం మండలం ముసల్‌రెడ్డిపల్లెకు చెందిన తొడిమె నాగిరెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా ఆయన తమ్ముడు సుబ్బారెడ్డి పదో తరగతి విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా కుర్చీలు వితరణగా ఇచ్చారు. దాతలను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు టి.వి.రాఘవేంద్రారెడ్డి, ఎన్.సౌజన్య, రియా, అవని, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామాలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు

**గాలివీడు, డిసెంబర్ 23(ప్రభాతవార్త):**



వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని పలు ఆలయాలకు భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే ఆలయాల్లో భక్తుల రద్దీ పెరిగింది. గోరాన్‌చెరువు గ్రామం గేటు వద్ద వెలసిన శ్రీ రామాలయంలో వేదపండితులు నాగఫణికిశోర్‌శర్మ ఆధ్వర్యంలో శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాలను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు కదలివచ్చారు. మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటరమణ ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలలో భాగంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా ఆలయాల ధర్మకర్తలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రైతులకు పెద్దపీట : పంజం

**రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త**



రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు పెద్దపీట వేస్తున్నారని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఘనంగా రైతు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి ఆదర్శ రైతులు వెంకటరామరాజు, వ్యవసాయాధికారులను ఘనంగా సన్మానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసి రైతు బాంధవుడిగా గుర్తింపు బడ్డారని అన్నారు. అనంతరం ఉద్యానశాఖ, వ్యవసాయశాఖ సిబ్బంది పంజం సుకుమార్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎం.సుబ్బరామరాజు, సొసైటి ఛైర్మన్ ఎస్.సుదర్శన్‌రాజు, సూరపురాజుపల్లె సర్పంచ్ దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, వ్యవసాయాధికారి సుధాకర్, ఉద్యానశాఖ అధికారి, రైతులు పాల్గొన్నారు.

## చెర్లోపల్లె వికసిత్ భారత్ సంకల్పయాత్ర

**చిట్వేలి, డిసెంబరు 23 ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 18 రకాల సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సర్పంచ్ ఒబినేని ఈశ్వరయ్య అధ్యక్షతన, కార్యక్రమం కోఆర్డినేటర్ గాదెల శ్రీనివాస్, పంచాయతి కార్యదర్శి కేశవరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని చెర్లోపల్లె గ్రామ పంచాయతిలో శనివారం 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర' కార్యక్రమంను నిర్వహించారు. ఇందులో భాగంగా మండలస్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బందిచే గ్రామ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో చేపడుతున్న పేదరిక నిర్మూలన, గరీబ్‌కళ్యాణ్‌యోజన, మహిళా సాధికారత, వ్యవసాయరంగంలో మెళకువలు, హర్‌ఘర్ జల్ పేరిట జలజీవనమిషన్, మహిళ, శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్యశాఖ, ప్రధానమంత్రి ఆవాస్‌యోజన, జీవన్‌జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన వంటి వివిధ పథకాల గురించి అవగాహన కల్పిస్తూ వాటి ద్వారా చేకూరే ప్రయోజనాలు గురించి వివరించారు. తదుపరి లబ్దిదారులకు ఉచిత వంట గ్యాస్‌ను అందించారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడానికి తమ సహకారం అందిస్తామని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఎఎస్ ఇండేన్ ట్రేడర్స్ ఉద్యోగి మధు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభం

**మైదుకూరు డిసెంబరు 23,ప్రభాతవార్త :**



ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంను శనివారం మైదుకూరు రాయల్ కూడలో మునిసిపల్ ఛైర్మెన్ మాచనూరు చంద్ర,మండల వైస్ ఛైర్మెన్ ఉటుకూరు రఘురామిరెడ్డి,ఎంపిడివో కె.రమణారెడ్డి,మునిసిపల్ కమీషనర్ రంగస్వామిలు ప్రారంభించారు,ఛైర్మెన్ మాట్లాడుతూ ఎ రాష్ట్రంలో చెయని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ నెల 26న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు,ఆ సంధర్భంగా ప్రతి ఒక్కరు.కార్యక్రమంలో పాల్గోని తమ సత్తాను చాటుకోవాలని సూచించారు,తర్వాత 5కెరన్ ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో వైఎస్సార్ నాయకులు పాల్గొన్నారు,

## భగవద్గీత పఠన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం

**ప్రొద్దుటూరు డిసెంబర్ 23, ప్రభాతవార్త**



పూజ్య స్వామినీ శివ దర్శనానంద సరస్వతి మాతాజీ ఆధ్వర్యంలో నిర్వ హించిన భగవద్గీత పఠన పోటీలలో విజేతలకు శనివారం బహుమతులను మాతాజీ చేతుల మీదుగా ప్రధానం చేశారు. నవం బర్‌లో జిల్లా స్థాయి, మండల స్థాయి ప్రాథమిక పాఠశాల స్థాయిలలో భగవద్గీత పఠన పోటీలను నిర్వహిం చినట్లు నిర్వాహకులు పల్లేటి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. భగవద్గీత నాలుగవ అధ్యాయము పఠనం చేసేందుకు సుమారు 10వేల పుస్తకాలను ప్రచురించి పంపిని చేశా మన్నారు. ఈ పఠన పోటీలలో సుమారు పదివేల మంది పాల్గొన్నారు. మొత్తం అన్ని స్థాయిలలో సుమారు 230మంది విద్యార్థులకు బహు మతులు ప్రధానం చేసినట్లు తెలిపారు. ప్రాథమిక స్థాయిలో 200, మండల స్థాయిలో 15, జిల్లా స్థాయిలో 15మందికి బహుమతులు ప్రధానం చేశామన్నారు. జిల్లా స్థాయిలో సాత్విక్‌రెడ్డి, పర్వేష్, అక్షయ, బాలసత్సంగం, విశాలాక్షి బహుమ తులు అందుకున్నారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ విజయేశ్వరి, పల్లేటి ప్రభాకర్ రెడ్డి, గీతాంజలి శివరామిరెడ్డి, రామమునిరెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ కళావతి విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు పండ్లు,పలహారాలు పంపిణీ చేసిన యల్లటూరి



**రాజంపేట,డిసెంబర్ 23,ప్రభాతవార్త:**

శబరిమలై వెళ్తున్న అయ్యప్ప భక్తులకు శనివారం రాజంపేట రైల్వే స్టేషన్లో రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ అధ్యక్షుడు యల్లటూరి శ్రీనివాసరాజు పండ్లు,ఫలహారాలను పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ఆయన అయ్యప్ప భక్తులతో మాట్లాడారు.ప్రజలకు వివిధ రకాల భక్తి అధికంగా ఉందన్నారు.అనేక రకాల దైవమాలలు కూడా వేసి కొన్ని రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఉండి,పూజలు నిర్వహించి ఆయా దేవాలయాలకు వెళ్లడం జరుగుతుందన్నారు. అయితే కేరళ రాష్ట్రంలో ఉన్న శబరిమలైకు మన రాష్ట్రం నుంచి ప్రతి ఏటా వేల సంఖ్యలో అయ్యప్ప భక్తులు మాలలు వేసి వెళ్లడం జరుగుతుందన్నారు.ఈ అయ్యప్ప భక్తులు 41 రోజులుపాటు మండలం పేరుతో అత్యంత కఠినమైన నియమ నిబంధనలకు లోబడి ఉంటారన్నారు. అదేవిధంగా రకరకాల దేవుళ్ళకు మాలలు వేసిన భక్తులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానన్నారు. శనివారం కూడా వైకుంఠ ఏకాదశి సందర్భంగా శబరిమలైకు వెళుతున్న అయ్యప్ప భక్తులకు పండ్లు పలహారాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.భక్తులకు శబరిమల యాత్ర ప్రయాణం సుఖవంతంగా జరగాలని శ్రీనివాసరాజు కోరుకున్నారు.

## యువగళం వాలంటీర్ల సేవలు అపూర్వం

**మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్‌కుమార్‌రెడ్డి**

**రాయచోటి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :**



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్రలో ప్రారంభం నుంచి ముగింపు వరకూ రాయచోటీ నియోజకవర్గ టిడిపి యువకార్యకర్తలు వాలంటీర్లుగా పాల్గొన్న వారి సేవలు అపూర్వమని రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి కొనియాడారు. శనివారం పట్టణంలోని బోసనగర్‌లోని టిడిపి కార్యాలయంలో యువగళం వాలంటీర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి చేస్తున్న అక్రమాలను, అన్యాయాలను ప్రశ్నించడానికి ప్రజల్లో చైతన్యం తీసుకురావటానికి నారా లోకేష్ చేపట్టిన ప్రతిష్టాత్మకమైన యువగళం పాదయాత్రలో ఆది నుంచి లోకేష్‌బాబుకు రక్షణ వున్న వెంకటరామిరెడ్డి, బొత్స సాయి ప్రసాద్‌రెడ్డి, తుమ్మల ఓబులేసు, మట్లి మురళిచౌదరి, మండపల్లి సిద్దార్ధరెడ్డి, ఎం.కుమార్‌నాయుడు, హరిప్రసాద్‌యాదవ్, ఎం.ప్రసన్నకుమార్, రాజేంద్ర, ఆర్.లక్ష్మిప్రసాద్‌యాదవ్‌ల సేవలు మరువలేనివన్నారు. చివరకూ వారు జైలు జీవితం గడపాల్సి వచ్చిందన్నారు. అయినా వెనకడుగు వేయకుండా యువగళం పాదయాత్ర చివరివరకూ లోకేష్‌కు అండగా వున్నారన్నారు. ఇటువంటి వాలంటీర్ల సేవలను గుర్తించి సన్మానం చేయటం సంతోషంగా వుందన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోవు ఎన్నికల్లో పనిచేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలిని ఆయన కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాదరవల్లి, వెంకటచలపతి, వసంతం రవిశంకర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, మహబూబ్‌బాషా, బదుగు వాసు, రాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాదయాత్రకు విశేష స్పందన

**రితేష్‌తో కరచాలనం చేసేందుకు పోటీపడ్డ యువత**

**బద్వేలు, డిసెంబరు 23 ప్రభాతవార్త :**



యువనేత రితేష్‌కుమార్ రెడ్డి చేపట్టిన పల్లెపల్లెకు రితేష్ అన్న పాదయాత్రకు విశేష స్పందన రావడంతో తెలుగు తమ్ముళ్లలో ఆనందం వెల్లివిరుస్తోంది. శనివారం 17వ రోజు వేములూరు నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర కామసముద్రం, వరదరాజుపల్లె, కోనరాజుపల్లె, మాదపూరు, కమ్మవారిపల్లె, గొడుగునూరులో ఈ పాదయాత్ర సాగింది. ఈ పాదయాత్రలో తెలుగుదేశం నాయకుడు పుట్టా సుధాకర్ యాదవ్, కడప తెలుగుదేశం పార్టీ నాయకులు అమీర్ బాషలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన వంద రోజులలోనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రాబోయే ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి రోశన్నకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే కాంట్రాక్టర్ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ వేములూరు గ్రామం వద్ద హైవేవంతెన టెండరు వేసేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని, టీడీపీ అధికారంలోకి రాగానే టెండరు వేసి బ్రిడ్జి నిర్మించేందుకు తనవందు కృషిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి నాగిరెడ్డి, రాజారెడ్డి, సుబ్బారెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, బోవిళ్ల నరసింహారెడ్డి, నరసారెడ్డి, క్రిష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, సంజీవ్, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఇంటింటికి కరపత్రాలు అందజేశారు.ఈ మెతో పాటు ఝాన్సీ, ఆదిలక్షుమ్మ, మాచుపల్లె లక్ష్మీదేవిలు ఉన్నారు.



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో శివశివాని ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ డైరెక్టర్, వైసిపి ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షులు వీరబల్లి నాగేంద్రారెడ్డి, తనయుడు ప్రిపేష్‌రెడ్డి

## చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రొద్దుటూరు డిసెంబర్ 23, ప్రభాతవార్త**



సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణాలయ యాదవ సేవాసమితి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రతి శనివారంతో పాటు ప్రతి పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక పాతబస్టాండ్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని నెలలుగా అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నా మని ప్రజలు, మిత్రులు, ప్రయాణీకులు, పాదాచారులు, నిరాశ్రయులు అందరు ఆదరించడం సంతోషకరం అన్నారు. భవిశ్యత్తులో తన శక్తి ఉన్నంత మేరకు మరిన్ని రోజులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సంధర్భం గా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు కడపునిండా భోజనం తిని తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్‌యాదవ్, మూరబోయిన శ్రీనివాస్‌యాదవ్, సీతంపల్లె రమణ, నల్లం రవిశంకర్, బోడ ప్రసాద్, శివ, ఏసునాథరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మంగంపేట పునరావాస గ్రామాల ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

**- సీఎంకు వినతి**

**ఓబులవారిపల్లె, డిసెంబరు 23, ప్రభాతవార్త:**

ఓబులవారిపల్లె మండలం మంగంపేట పునరావాస గ్రామాలకు సంబంధించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని శనివారం కడప రిమ్స్ ఆసుపత్రిలో ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని శనివారం రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి కార్మిక సమస్యలను విన్నవించారు. యూనియన్ నాయకులు సుబ్రమణ్యం మాట్లాడుతూ ఏపీఎండీసీ గనుల విస్తరణ కోసం ఇళ్లు, భూములు సర్వం త్యాగం చేసిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసి ఆదుకోవాలని సీఎంకు వినతిపత్రం అందజేశారు. స్పందించి అన్ని విధాలా న్యాయం చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో గల్లా శ్రీనివాసులు, గల్లా నాగరాజు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించాలి

**దువ్వూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త:**



రైతులు వ్యవసాయంలో మెళకువలు పాటించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని జైకిసాన్ డిప్యూటీ మేనేజర్ వరప్రసాద్ అన్నారు. శనివారం అంతర్జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా దుకాణంలో రైతు దినోత్సవం నిర్వహించి ఆయన మాట్లాడారు. రైతులకు కావాల్సిన వ్యవసాయ సూచనలు అందిస్తామన్నారు. పంట సాగులో సమస్యలు వస్తే తమ దృష్టి తేవాలని పరిష్కరించడం జరుగుతుందన్నారు. దేశానికి గర్వకారణమైన మన రైతు అధిక దిగుబడి సాధిస్తున్నారన్నారు. శక్తివంతమైన భూమి ద్వారా రైతులు ఉన్నత స్థానానికి చేరాలన్నారు. వ్యవసాయ పరంగా ఎటువంటి సలహాలు కావాలన్నా కిసాన్ కేంద్రాల్లోని సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు క్రిమిసంహారక మందులు, ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసం, ఉత్సాహభరితంగా ఆడుదాం ఆంధ్రక్రీడల నిర్వహణ

**శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు దోహదపడతాయి**

**జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్**

**రాయచోటి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :**



ఉల్లాసం వెల్లివిరిసేలా.. ఉత్సాహభరితంగా ఆడుదా ఆంధ్ర క్రీడలను నిర్వహించటం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. ఈనెల 26 నుంచి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఆడుదాం కార్యక్రమాన్ని పురష్కరించుకుని శనివారం రాయచోటి పట్టణం బంగ్లా కూడలిలో ఆడుదాం, ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, అడిషనల్ ఎస్పీ రాజ్‌కమల్‌లు జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 15 ఏళ్ల పైబడిన అన్ని వయసుల వారిని క్రీడల్లో భాగస్వామ్యం చేయటం ద్వారా శారీరక, మానసిక దృఢత్వానికి పెంపొందించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఈ క్రీడలపై ఆసక్తి వున్న వారు అన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుని స్వచ్ఛందంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనవచ్చునన్నారు. క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ 5 విభాగాల్లో పురుషులు, మహిళలు వేర్వేరుగా గ్రామసచివాలయం, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో జరిగే క్రీడల్లో పాల్గొనవచ్చున్నారు. కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలని సూచించారు. ఆడిషనల్ ఎస్పీ రాజ్‌కమల్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం నిర్వహించే సుహృద్భావ వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. అనంతరం బంగ్లా నుంచి శివాలయం కూడలి వరకూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్‌బాషా, మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్, డిఈఓ శ్రీరామ్ పురుషోత్తం, జిల్లా స్పోర్ట్స్ అధికారి చంద్రశేఖర్, ప్రముఖులు, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోటిజన్మల పుణ్యఫలం శ్రీనివాసుని కళ్యాణ వీక్షణం



**చిన్నమండెం, డిసెంబర్ 23(ప్రభాతవార్త):**

కోటి జన్మల పుణ్యఫలం శ్రీనివాసుని కళ్యాణ వీక్షణం అని మద్దిరాల బయారెడ్డి అన్నారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని చాకిబండ గ్రామంలోని శ్రీ దశావతార వేంకటేశ్వరస్వామి ఆలయంలో మద్దిరాల బయారెడ్డి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో శ్రీనివాసుని కళ్యాణం మహోత్సవాన్ని వైభవోపేతంగా జరిపించారు. వేంకటేశ్వరుడి కృపా కటాక్షాల వల్లే పురాతన చరిత్ర కలిగిన ఈ ఆలయ పునరుద్ధి కరణతో పాటు గ్రామస్తులతో కలిసి ప్రతి ఏటా స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. స్వామి వారి కళ్యాణం అనంతరం మల్లూరుకు చెందిన రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోలాట బృందం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. మద్దిరాల కుటుంబసభ్యులు కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడంతో పాటు భోజన సౌకర్యాన్ని కల్పించారు. శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరుని కళ్యాణం వీక్షించడానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ వారు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మద్దిరాల శ్రీనివాసరెడ్డి, కంచంరెడ్డి, మధుసూధనరెడ్డి, మాజీ జడ్పీటీసీ గ్రామ మండల నాయకులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**తెల్లవారుజామునుంచే శ్రీవారిని దర్శించుకున్న భక్తులు**



**బద్వేలు, డిసెంబరు 23 ప్రభాతవార్త :**

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని శనివారం సిద్దవటం రోడ్డులోవెలసిన శ్రీ మహాలక్ష్మి, గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో తెల్లవారుజామునుంచి ఉత్తరద్వార దర్శనంలో స్వామిని దర్శించుకున్నారు. కలియుగ వైకుంఠమైన శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శిస్తే అనేక శుభఫలితాలు సిద్దిస్తాయనే భక్తులు తెల్లవారుజామునుంచే పలు వైష్ణవాలాయాలకు భక్తులు క్యూ కట్టారు. ఆలయ నిర్వాహకులు, కమిటి సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లతో పాటు తీర్థ ప్రసాదాలు అందించారు. అలాగే సాయంకాలం పల్లకి సేవలో స్వామివారి భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ కుటుంబ సమేతంగ స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయమరా ్య దలతో స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు అంకయ్య, రమణ, మాదపూరు రమణ, గంగిరెడ్డి, బండారు సురేష్‌బాబు, హరీష్, సాయి, బంటి, రాఘవ, అనిల్ పత్తి హరీష్, వర ప్రసాద్, పెంచలయ్య, నారాయణ, గోపాల్, హరి, బైన వెంకటసుబ్బయ్య తో పాటు ఆలయ కమిటి సభ్యులు, భక్తులు

## డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి సొంతనిధులు కేటాయించిన మాజీ ఎమ్మెల్యే

**హర్షం వ్యక్తం చేసిన ప్రజలు**

**రాయచోటి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :**



రాయచోటి పట్టణం 14వ వార్డులో డ్రైనేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి దృష్టికి రావటంతో డ్రైనేజ్ నిర్మాణానికి తన సొంతనిధులు కేటాయించి వెంటనే పనులు పూర్తి చేయాలని సూచించారు. శనివారం టిడిపి ఇన్‌చార్జ్ లక్ష్మిదేవి, మరికొందరూ డ్రైనేజ్ సమస్యను మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీంతోవెంటనే 14వ వార్డును పరిశీలించి వెంటనే పనులు చేయాలని సొంతనిధులను కేటాయించారు. మాజీ ఎమ్మెల్యే నిధులు ఇవ్వటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాదరవల్లి, వెంకటచలపతి, వసంతం రవిశంకర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, మహబూబ్‌బాషా, బదుగు వాసు, రాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెన్నుపల్లెలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**బద్వేలు, డిసెంబరు 23 ప్రభాతవార్త :**



కలసపాడు మండలం చెన్నుపల్లి గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను మాజీ ఎమ్మెల్యే జయరాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి అందేలా చేయడమే కాకుండా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేపట్టిన పథకాలకు దేశం పురోగతి సాధించిందన్నారు.వికసిత్ భారత్ సంకల్పయాత్రను ప్రారంభించి ప్రతి గ్రామంలోను పట్టణాలలోను అభివృద్ధి ఏస్థాయిలో జరిగిందో అధ్యయనం చేసి వివరించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఈ భారత్ సంకల్పయాత్రలో అభివద్ధి గురించి వివరించడంతో పాటు అర్హులైన పేదలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకునేలా వివరించారు.